18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 22 అక్టోబర్ 2024 | పేజీలు 14





# క్రీడాస్ఫూర్తిని పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం

- విద్యార్థి దశ నుంచే క్రీడాకారులను తయారుచేస్తాం
- కేవీకేలు, మల్టీపర్పస్ స్టేడియంలపై దృష్టి
- క్రీడలతో విద్యార్థుల్లో నూతనోత్తేజం
- రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంటులో హిందూపురం
- ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



హిందూపురం మేజర్ న్యూస్: విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంచడమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి సారిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం ముద్దిరెడ్డిపల్లిలో

మిగతా 4లో

విద్యార్థులపై ఇతను చేస్తున్న దౌర్జన్యం కారణంగా కనీసం తమ విద్యను కూడా అభ్యసించలేని దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నామని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి అనధికార వ్యక్తుల చేతులలో మొత్తం వ్యవహారాన్ని అందించడంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని తీవ్రంగా విమర్శిస్తున్నారు.






# నలిగిపోతున్న మెడికల్ విద్యార్థులు

- ఉన్నతాధికారుల్లో లోపించిన సఖ్యత
- అనధికారిక అధికారి పెత్తనం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- ఆ ఉద్యోగి మధ్యలో డీజే మిక్స్
- కాంట్రాక్టు ఉద్యోగి వ్యవహారంపై సర్వత్రా విమర్శలు

మిగతా 03 ▸▸



ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలో డిప్లమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ చదువుతున్న విద్యార్థులకు ఓ కాంట్రాక్ట్ ఫిజిసిస్ట్ నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా అతను ఫిజిసిస్ట్‌గా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాల్సి ఉండగా, అక్కడ విధులు కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్న వైద్యాధికారులు అతనిని డిప్యుటేషన్ పై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎక్స్‌రే విభాగానికి కేవలం డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా నియమించారు. దీంతో చీఫ్ రేడియోగ్రాఫర్లు మొత్తం వ్యవహారాన్ని ఇతనికి అప్పగించి వారు రూ.లక్షలకు లక్షలు జీతాలు తీసుకొని గాలికి తిరుగుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్



### ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను

# వేగవంతంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐఏఎస్ అర్జీలను స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 363 అర్జీలను

మిగతా 02 ▸▸

### పోలీసు అమరువీరుల త్యాగాల, స్ఫూర్తితో

# విధుల్లో పునరంకితమవుదాం

- అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్త పిలుపు
- జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
- స్మృతి పరేడ్ నిర్వహణ, పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించిన ప్రముఖులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధు ల్లో పునరంకితం అవుదామని అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాల యం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ డి.ఐ.జి, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం




ప్రసంగించారు.

**డిఐజి మాట్లాడుతూ..** విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నాము. నిరంతరం ప్రజలు, సమాజం కోస పని చేద్దామని డి.ఐ.జి పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు దళాల పాత్ర చాలా కీలకమైనది. శాంతి భద్రతలు పరిరక్షించడం తో పాటు తీవ్రవాదం, ఉగ్రవాదం, మత ఛందస్సవాదులు, అసాంఘిక శక్తుల నుండి సామాన్య ప్రజలకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ప్రాణాలను త్యాగం చేస్తూనే ఉన్నారు. ప్రతి పోలీసు మన దేశానికి వెన్నెముక లాంటి వాడు. చిన్న చిన్న సమస్యల నుండి ప్రకృతి వైపరీత్యాల వరకు పోలీసు సేవలు తప్పనిసరి అవుతోంది. మన జిల్లాలో కూడా వివిధ కారణాలతో విధి నిర్వహణలో చనిపోయిన 12 మందిలో 09 మంది పోలీసులు, ముగ్గురు హెూంగార్డులు ఉన్నారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పిస్తున్నాను.

**జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ ప్రసంగం**

పోలీసుశాఖ క్రమశిక్షణకు మారు పేరు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపడం... ప్రజల శ్రేయస్సు కోసం సేవలు అందిస్తుండటం ముదావహం. సమాజంలో పోలీసుల పాత్ర కీలకం. దేశ సరిహద్దుల్లో పోరాడే వారు సైనికులయితే దేశ అంతర్గత శత్రువులతో

మిగతా 3లో




### త్వరలో మండల స్థాయిలో

# సమీక్ష సమావేశాలు

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో త్వరలో మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ఈ సమావేశాలకు హాజరయ్యే జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు సంక్షేమ పథకాల అమలుపై సమగ్ర నివేదికలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి 248 అర్జీలను కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య లు వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీని పరిశీలించి రీ ఓపెన్ కాకుండా సకాలంలో పరిష్కరించాలనీ

మిగతా 03 ▸▸




## పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు

**రాయదుర్గం మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణ లో అక్టోబర్ 21 వ తేదీన పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డిజిపి మరియు అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల స్మారకార్థంగా పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయదుర్గం అర్బన్ సీఐ జయ నాయక్ మాట్లాడుతూ "పోలీసుల త్యాగాలు దేశ భద్రతకు మరియు ప్రజల రక్షణకు అమూల్యమైనవి. వీరి సాహసాన్ని మరియు సేవను మనం ఎప్పటికీ మరచిపోకూడదు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడు మంది పేకాట రాయుళ్లు అరెస్టు... రూ.2,950ల నగదు స్వాధీనం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామ శివారులలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సోమవారం ఎస్ఐ శివ పోలీస్ సిబ్బందితో పేకాట స్థావరాలు దాడులు నిర్వహించి ఏడు మందిని అదుపులోకి తీసుకొని వారు వద్ద నుండి 2950 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ మాట్లాడుతూ ఎవరైనా పేకాట, మట్కా ఆడిన నాటు సారా తయారు చేసే అలాంటి వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే మండల పరిధిలోని కోనంపల్లి గ్రామ పొలంలో రైతు రమేష్ కు చెందిన ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులో సుమారు 20వేల రూపాయలు విలువ చేసే రాగి వైరులను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని మండల విద్యుత్ శాఖ అధికారి గంగాధర్, ఎస్సై శివాకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

- పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో సీజనల్ వ్యాధులు ప్రజల కుండా పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. సోమవారం ఉరవకొండ సబ్ డివిజన్ మలేరియా నియంత్రణ అధికారి భత్తుల కోదండరామిరెడ్డి గ్రామ సర్పంచ్ మీనుగ లలిత,పంచాయతీ కార్యదర్శి, గౌరవ సభ్యుల చేతుల మీదుగా కీటక జనిత వ్యాధుల నియంత్రణ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా బత్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణలో భాగంగా పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం తమ వంతు సహకారం అందిస్తున్నారని కొనియాడారు. జిల్లా మలేరియా అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలో 30 వేల పారాసిటిమాల్ మాత్రల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. మాత్రలు ప్రతి ఇంటికి పంచి పెట్టాలని వార్డు సభ్యులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, గౌరవ సభ్యులు పట్టణంలో పారిశుద్ధంపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నారని ప్రశంసించారు. గ్రామపంచాయతీ పరిధిలోని కాలనీల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని వార్డు సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు వనజ, నిరంజన్ గౌడ్, వేల్పుల వాసు, ఓబులమ్మ, రామాంజనేయులు, రవికుమార్, పద్మావతి , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను

# వేగవంతంగా పరిష్కరించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి లబ్ధిదారుని సంప్రదించి నాణ్యత కలిగిన పరిష్కారం చూపించడం అధికారుల బాధ్యత అన్నారు. గడువులోపు ఎలాంటి పెండింగ్ ఉంచకుండా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని యల్ల నూరు ఇసుక రీచ్ 16వ తేదీన మొదలు పెట్టాల్సి ఉన్న మొదలుపెట్టలేదని, వెంటనే మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని మైన్స్ డిడిని ఆదేశించారు. అలాగే రచ్చుమర్రి ఇసుక రీచ్ కూడా పని చేయించేలా చూడాలన్నారు. పిఎసిఎస్ కంప్యూటరైజేషన్ ప్రక్రియ ను అక్టోబర్ 31వ తేదీ నాటికి కచ్చితంగా పూర్తి చేయాలని డిసిసిబి సీఈవోని ఆదేశించారు. అన్ని శాఖలు 100 శాతం ఈ ఆఫీస్ లో ఫైల్ లు పంపించాలన్నారు. దిశ సమావేశానికి సంబంధించి అన్ని శాఖల జిల్లా అధికారులు వారి పరిధిలోని కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలను సిద్ధం చేసి ఉంచాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పీ సీఈఓ వెంకట సుబ్బయ్య, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డీఎంహెచ్వో డా. ఈబీ దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డా. వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిటిసి వీర్రాజు, సిపిఓ అశోక్ కుమార్, ఎల్‌డిఎం నరసింగరావు, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయురాలి హత్య

**నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష...**

**దర్యాప్తు అధికారి పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ పి జగదీష్**



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం శివరాంపేట సమీపంలో 2018 సంవత్సరంలో జరిగిన మహిళా హత్య కేసులో కమ్మదూరు మండలం కదిరిదేవరపల్లి గ్రామానికి చెందిన రుద్రేశ్ కు యావత్ జీవ కఠిన కారాగార శిక్ష రూ. 25000లు జరిమానా విధించారు. ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. కేసు పూర్వాపరాల్లోకి వెళితే రుద్రేశ్ ఎంఎ ఇంగ్లీష్ చదివాడు అతని భార్య పార్వతీ కూడా బిఇడి చదివింది. ఇద్దరు కళ్యాణ్ దుర్గం లో ట్యూషన్స్ చెప్పుకుంటూ వచ్చే ఆదాయంతో జీవనం చేస్తున్నారు ఒకరోజు రుద్రేశ్ ఫోన్ కు రాంగ్ కాల్ వచ్చింది ఆ ఫోన్ చేసింది విజయలక్ష్మి ఆమెకు వివాహమైంది ్న భర్త ఓ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడ్ను ఆమె కూడా టిటిసి చదువుతోంది. వారికి ఒకటిన్నర సంవత్సరం గల బాలుడు ఉన్నాడు. ఆ బంధాలన్నీ మర్చిచి వాట్సఅప్లో సందేశాలు పంపుకునేవారు. చివరకు వారి పరిచయం అక్రమ సంబంధం వరకు దారి తీసింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. ఆ తర్వాత విజయలక్ష్మి నేను భర్తను వదిలి వస్తా నీవు నీ భార్యని వదిలి రా మనమిద్దరం పెళ్లి చేసుకుందాం అంటూ డిమాండ్ చేయడం జరిగింది. చివరకు రుద్రేస్తూ అతని భార్య విడిపోయే పరిస్థితి వచ్చింది. మరోవైపు విజయలక్ష్మి నీవు నీ భార్యని వదిలి రాకపోతే నీవు పంపిన వాట్సాప్ మెసేజ్ లు ఫోటోలు పోలీసులకు ఇచ్చి నీ పైన కేసు పెడతాను అని బెదిరించేది. అందువలన రుద్రేశ్ మానసిక సంఘర్షణకు లోనై ఎలాగైనా విజయలక్ష్మిని తుదముట్టించాలని నిర్ణయించుకున్నాడు. అంతలో సెప్టెంబర్ 4వ తేదీ 2018 వ సంవత్సరం విజయలక్ష్మి రుద్రేశ్ కు ఫోన్ చేసి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నేను ఇంటి నుండి బయటకు వస్తున్నానని రుద్రాక్షను కూడా అనంతపురంకు రమ్మని చెప్పింది. విజయలక్ష్మిని చంపాలని పథకం వేసుకున్న రుద్రేశ్ అక్కడ ఆమె గొంతుకు ఆమె చున్నీ తోనే గట్టిగా బిగించి, ఊపిరి ఆడకుండా చేసి బండరాయి తలపై వేసి అతికిరాథకంగా హత్య చేశాడు. విజయలక్ష్మి భర్త తన భార్య స్కూలులో ఫంక్షన్ ఉందని చెప్పి పోయి తిరిగి రాలేదని అదే రోజు అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. టౌన్ పోలీస్ స్టేషన్లో పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. అయితే విజయలక్ష్మి మృతదేహం రెండు రోజుల తర్వాత కుదిరిపకుండా శివరాంపేట గ్రామాల మధ్యలో ఒక గుట్ట దగ్గర బయటపడింది. ఆ తర్వాత తీగలాగితే డొంక కదిలింది అన్న చందంగా విజయలక్ష్మి సెల్ ఫోన్ మరియు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు రుద్రేశ్ ను గుర్తించి అతనిపై క్రైమ్ నెంబర్ 93/2018 గా ఐపిఎస్ సెక్షన్ 302, 404 కింద కేసు నమోదు చేసి అప్పటి సీఐపి ప్రసాద్ రావు దర్యాప్తు చేసి చార్జ్ సీట్ దాఖలు చేశారు. అది ఎస్‌సి 153/2021 గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో నమోదయి ప్రాసిక్యూషన్ తరపున 15 మంది సాక్షులను విచారించగా రుద్రాక్ష పై నేరం రుజువు కావడంతో అతనికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లు హరినాథ్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసులో బలమైన సాక్షాలు సేకరించి ముద్దాయికు శిక్ష పడేలా అప్పటి సీఐ ప్రసాద్ రావు కృషి చేశారు. కోర్టు మానిటరింగ్ సిస్టం హెడ్ కానిస్టేబుల్ ఎస్న మల్లి రెడ్డి, కానిస్టేబుల్ బి రామ్మోహన్, రాముడు, లైసెన్ ఆఫీసర్ శ్రీనివాసులు సాక్షులను కోర్టుకు హాజరు పెట్టడంలో గట్టిగా కృషి చేశారు. నిందితుడిని సకాలంలో కోర్టులో హాజరు పెట్టిన కూడేరు సిఐ శివరాముడిని దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు కానిస్టేబుళ్ళను జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐపిఎస్ అభినందించారు.

## ఉప సర్పంచ్ పంచాయతీ బకాయిలు చెల్లిస్తేనే..

**- సమావేశం జరపనిస్తాం : మెజార్టీ గౌరవ సభ్యులు డిమాండ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గతంలో పంచాయతీకి తాను చెల్లించాల్సిన బకాయిని తక్షణమే జమ చేయాలని, లేదంటే పంచాయితీ సాధారణ సమావేశం జరిపించే ప్రసక్తే లేదని మెజార్టీ వార్డు సభ్యులు భీష్మించారు. సోమవారం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ సాధారణ సమావేశం సర్పంచ్ మీనుగలలిత అధ్యక్షతన జరిగింది. తొలుత పంచాయితీ కార్యదర్శి ఆదేశాల మేరకు సిబ్బంది గత సమావేశ తీర్మానాలు, ప్రస్తుత అంశాలను సమావేశంలో చదివి వినిపించారు. కాసేపటికి ఉన్నపలంగా మెజార్టీ వార్డు సభ్యులు ఉప సర్పంచ్ జి. వన్నప్ప పంచాయితీకి బకాయి పడ్డ అంశాన్ని తెరపైకి తెచ్చారు. వేదికను చుట్టుముట్టి 2020 -2021 ఏడాదిలో ప్రస్తుత ఉపసర్పంచ్ పంచాయతీ వేలంలో పాల్గొని మేకలు గొర్రెల మార్కెట్ ను దక్కించుకున్నారని గుర్తు చేశారు. ఇందులో పంచాయతీకి రూ లక్ష బకాయి చెల్లించాల్సి ఉందని , తక్షణమే బకాయి వసూలు చేయాలని, లేదంటే సమావేశాన్ని జరగనిచ్చే ప్రసక్తే లేదని డిమాండ్ చేశారు. సామాన్యుల నుంచి ముక్కు పిండి పన్నులు వసూలు చేసే పంచాయతీ అధికారులు గౌరవ సభ్యుల నుంచి రావలసిన బకాయిలను ఎందుకు వసూలు చేయడం లేదని పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచును నిలదీశారు. గత అనేక సమావేశాల్లో బకాయి అంశాన్ని తెరపైకి తెచ్చామని, అయినా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని వాపోయారు. తదుపరి సమావేశానికి తన వంతు బకాయి జమ చేస్తానని ఉపసర్పంచ్ కార్యదర్శి వద్ద మొరపెట్టుకున్న వార్డు సభ్యులు ససేమిరా అన్నారు. కొందరు వార్డు సభ్యులు అజెండాలో లేని అంశాన్ని సమావేశంలో చర్చించడం అవసరమా అని వారితో వాదనకు దిగారు. ఎట్టకేలకు వచ్చే సమావేశంలో తన బకాయి పంచాయతీకి జమ చేస్తానని, లేదంటే తదుపరి జరిగే సమావేశాలకు హాజరుకానని ఉప సర్పంచ్ చేత రికార్డుల్లో రాయించు కో వడంతో. వార్డు సభ్యులు శాంతించారు. దీంతో మిగతా అంశాలను గౌరవ సభ్యులకు వినిపించి సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశానికి గౌరవ సభ్యులతో పాటు ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, ఎంపీటీసీ సభ్యులు ఈడిగ ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతుల భూమి రీ సర్వే పరిష్కరించడానికి గ్రామ సభలు

- తహశీల్దార్ సి షర్మిల




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రైతుల భూ సమస్యలు భూ సర్వేలో పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ సి. షర్మిల పేర్కొన్నారు. మండల పరిధిలోని సోమవారం ఆవులెన్న గుండ్లపల్లి గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రైతులు భూమి రీ సర్వే భూ సమస్యలు పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహించారు. సమస్యలు ఉన్న గ్రామ రైతులు భూ రీ సర్వే పరిష్కారం కోసం అర్జీలు అందజేశారు. రైతు సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే 22వ తేదీన కోనంపల్లి, గంగవరం గ్రామాలలో రైతుల భూమి రీ సర్వే పరిష్కారం కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, గుండ్లపల్లి సర్పంచ్ పురుషోత్తమ అధికారులు డిప్యూటీ తహసిల్దారు వీఆర్వోలు, మండల సర్వేయర్లు, రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరువీరుల త్యాగాల, స్ఫూర్తితో విధుల్లో పునరంకితమవుదాం

▸▸ మొదటి పేజీ తరువాయి

పోరాడి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడే వారే పోలీసులు. పగలు, రేయి తేడా లేకుండా... కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రాణాలను ఫణంగా పెడుతున్న పోలీసులకు నా సెల్యూట్ ...

**జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ ప్రసంగం**

పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. వి.ఐ.పిల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణలో పోలీసుల పాత్ర అమోఘం. సమాజం, ప్రజల శ్రేయస్సు కోస అహర్నిశలు పని చేస్తూ ప్రాణాలు సైతం ఫణంగా పెడుతున్న పోలీసులకు ఇచ్చే పరిహారం రెట్టింపు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీలు, ప్రముఖులు, అధికారులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

**అమర వీరుల కుటుంబాలకు చెక్కులు అందజేత**

కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడకండి... మీకు అండగా పోలీసుశాఖ ఉంటుందని డి.ఐ.జి, ఎస్పీలు పోలీసు అమర వీరుల కుటుంబాలకు భరోసానిచ్చారు. పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా .... ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని డిఐజి, ఎస్పీలు తెలియజేశారు. అనంతరం...గత ఏడాది రోడ్డు ప్రమాదాలు, తదితర కారణాలతో చనిపోయిన 12 మంది పోలీసులు,



హోంగార్డుల కుటుంబాలకు కలిపి మొత్తం రూ. 1.05 లక్షలను చెక్కుల రూపంలో ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జడ్పీ ఛైర్మేన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఈ.బి.దేవి, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, ఎస్ మహబూబ్ బాషా, సి.ఐ లు ధరణీకిశోర్ , క్రాంతికుమార్, కనుమూరి సాయినాథ్, హేమంత్ కుమార్, కరుణాకర్, ఇస్మాయిల్, ప్రతాప్ రెడ్డి, దేవానంద్, రఘు ప్రసాద్, ఖాదర్ భీ, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, మధు, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, డిపిఓ ఏ.ఒ శంకర్, బి.సూపరింటెండెంట్ ప్రసాద్, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, ఆనంద్, లక్ష్మీనారాయణ, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం నాయకులు, మరియు అమర పోలీసు కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగాలన్నీ భర్తీ చేయడం జరిగిందని త్వరలో మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించడానికి సమగ్ర ప్రణాళికలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల అమలపై, స్వర్ణాంధ్ర 2047 అమలపై ప్రణాళికలు ఏ విధంగా అమలు చేస్తున్నారు అని ప్రశ్నించి,నివేదికలు సిద్ధంగా చేయాలని పేర్కొన్నారు. ప్రతి శాఖలో పీఎంయు గా ఒక అభ్యర్థిని నియమించడం జరిగిందని, అతని ద్వారా పిజిఆర్ఎస్ వినతు లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు, డిపిఓ, ఉపాధి పనులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

# సచివాలయంలో సమీక్ష సమావేశం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని నందల పాడు -1 సచివాల యం లో వార్డ్ సమీక్ష సమావేశం సోమ వారం నిర్వహిం చారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ విజయ్ కుమార్ సచివాలయ అధికా రులతో మాట్లాడుతూ ప్రతి సోమవారం వార్డ్‌లోని ఏవైనా ప్రజా సమస్యలు ఉంటే సత్వరం పరిస్కారం చేయాలన్నారు. వార్డ్ లో ఎక్కడైనా డ్రైనేజీ బ్లాక్ అయితే వెంటనే క్లీన్ చేపించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం వార్డ్ లో ఎ.ఎన్.ఎం, సానిటరీ సిబ్బంది కలిసి ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తూ డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ స్కీమ్స్ ను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ నారాయణ స్వామి, జీనత్ భాను, లక్ష్మి ప్రసన్న, సుధాకర్, శిల్ప,వెంకట రామయ్య పాల్గొన్నారు.

# నలిగిపోతున్న మెడికల్ విద్యార్థులు

▸▸ మొదటి పేజీ తరువాయి

**ఇద్దరు ఉన్నతాధికారుల మధ్య కొరవడిన సఖ్యత**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో రేడియాలజీ విభాగంలో ఉన్న ఇద్దరు ఉన్నత వైద్యాధికారుల మధ్య నెలకొన్న సఖ్యత కారణంగా ఇలాంటి అనధికారిక వ్యక్తి మొత్తం పెత్తనాన్ని చలాయిస్తున్నాడు. వారిద్దరూ ఒకరంటే ఒకరికి పడకపోవడం విధుల విధానంలోనూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న నేపథ్యంలో పూర్తి అధికారాలను ఈ అనధికారిక వ్యక్తికి అప్పగించడంతో అతను విద్యార్థుల పట్ల తీవ్ర అనాలోచితంగా అమానుషంగా వ్యవహరిస్తున్నాడని విద్యార్థులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కనీసం వారు తమ విధులకు సంబంధించి సంబంధిత ఉన్నతాధికారి అనుమతి తీసుకున్న అనుమతి కావాలంటే తనను మాత్రమే సంప్రదించాలంటూ హుకుం జారీ చేశాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దుర్భాగ్యమైన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉన్న ఉన్నతాధికారులు మాత్రం తమ సీటును వదలకుండా ఆసుపత్రి వ్యవహారం మొత్తం రోడ్డుకు ఎక్కుతున్న పట్టించుకునే పాపాన పోవడం లేదు. ఆసుపత్రి వ్యవహారమంతా జిల్లా వ్యాప్తంగా అటు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం జరుగుతున్న కేవలం తమ స్వార్థ వ్యవహారాలతో ఆసుపత్రి ప్రతిష్టను దిగజార్చే విధంగానే వారి వ్యవహారం ఉంటుందని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**అనధికారిక అధికారం మధ్యలో డీజే మిక్స్**

అసలే అతను అనధికారిక అధికారి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నదే డిప్యూటేషన్ పై ఇదంతా బాగానే ఉంది. కానీ అసలు మిక్స్ ఇక్కడే ఉంది. తను ప్రత్యేకంగా ఓ డీజే మిక్స్ ను నడిపిస్తున్నాడు. సాధారణంగా ప్రభుత్వ సంస్థలలో విధులు నిర్వహించేవారు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించరాదనే నిబంధనలు ఉన్నాయి. అయితే ఇతను ఏకంగా డీజే మిక్స్ అనే వ్యవహారాన్ని నడుపుతూ విద్యార్థులు అందులో ప్రాతినిధ్యం వహిస్తే వారికి రోజుకు రూ. 200 అందించి వారు తమ విధులకు హాజరు కాకపోయినా వారికి అనధికారికంగా అటెండెన్స్ వేస్తున్నాడని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ పరిశీలించాల్సిన ఉన్నతాధికారులు తమ ఇష్టానుసారమైన విధుల కారణంగా ఇలాంటి దుర్భరమైన పరిస్థితి నెలకొందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. సదరు కాంట్రాక్ట్ ఉద్యోగి అనధికారికమైన ఇలాంటి వ్యవహారాలు ఎన్నో నిర్వహించిన అధికారులు కనీసం వాటిని చూసి చూడకుండా వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో వారికి కూడా వాటా ఉందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమ స్వార్ధ ప్రయోజనాలను వదిలిపెట్టి సంబంధిత అనధికారిక వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# 23 నుంచి ఎస్ జి ఎఫ్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు

## నగరంలోని స్మాష్ అకాడమీలో పోటీల నిర్వహణ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈనెల 23 నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు బ్యాడ్మింటన్ కోచ్ దినేష్ తెలిపారు. అండర్ 14, 17 విభాగాలకు సంబంధించిన బాలబాలికల క్రీడా పోటీలను నిర్వ హించి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించే జిల్లా క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించి అత్యంత పకడ్బందీగా పోటీల నిర్వహణకు ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. క్రీడాకారులు క్రీడా పోటీలలో రాణించి రాష్ట్ర జట్టులో ప్రాతినిధ్యం వహించాలని ఆయన కోరారు.

# గుండె జబ్బు బాధితుడికి ఆర్థిక సాయం




**శెట్టూరు, మేజర్ న్యూస్ :** హృదయ సంబంధిత వ్యాధి బాధితుడికి సహృద యంతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆదుకున్నారు. వివరాల్లోకెళ్తే... కుందుర్పి మండల కేంద్రానికి చెందిన శాంతరాజు హృదయ సంబంధిత వ్యాధితో నెలరోజుల క్రితం ఆపరేషన్ చేయించుకున్నారు. శాంతరాజు ఆరోగ్యం విషమంగా ఉండటంతో, నిరంతరం ఆయాసం వస్తూనే ఉంది. మందులు వాడిన కూడా ప్రయోజనం లేకపోయింది. కళ్యాణదు ర్గంలోని ఓ ఆసుపత్రికి ప్రథమ చికిత్సకు వెళ్ళగా బెంగళూరులో ఆపరేషన్ చేయించుకున్న ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించారు. శాంతారాజ్ కుటుంబం వద్ద చిల్లిగవ్వ లేక ఇంటికి వెళ్ళడానికి బయలు దేరాగా కుందుర్పి గ్రామానికి చెందిన గొల్లపల్లి ప్రసాద్ ప్రాణాపాయ స్థితిలో ఉన్న శాంతరాజు ఆరోగ్యం గురించి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బద్దేనాయక్ కు తెలపగా రాత్రికి రాత్రే బెంగళూరు పంపించి చికిత్స చేయించడం జరిగింది. చికిత్సకు రూ.35వేలు అవ్వగా శాంతరాజు చెల్లెలు అరుణకి పాఠశాల విరామ సమయంలో బద్దేనాయక్ రూ.20,000లు అందించి సోమవారం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయించి శాంతారాజ్ ప్రాణాలను కాపాడారు. ఈ కార్యక్రమంలో మాకొడికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలో ని చుక్కలూరు రోడ్ లో సోమవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను తాడిపత్రి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. పెన్నా నది నుండి ఎటువంటి అనుమతు లు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# వసుంధర దేవికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపిన మండల టిడిపి నాయకులు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల పరిధిలో జరిగే వివిధ కార్యక్రమంలో పాల్గొనడానికి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి నిన్నటి రోజున రావడం జరిగినది. ఈ సందర్భంగా లేపాక్షి మండలానికి చెందిన టిడిపి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద కుమార్, టిడిపి నాయకులు సూర్య ప్రకాష్, స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవినీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శీర్పి గ్రామంలో వాల్మీకిమహర్షి జయంతి వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శీర్పి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ముందుగా శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పూలతో అలంకరించిన ట్రాక్టర్ వాహనంలో చిత్రపటం నుంచి, వాల్మీకి సోదరీమణులు జ్యోతులతో ఊరేగింపులో పాల్గొన్నారు. అలాగే యువకులు పాటలకు నృత్యం చేసుకుంటూ పురు వీధుల గుండా మేల తాళాలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అనంతరం వాల్మీకి సోదరులు మాట్లాడుతూ శీర్పి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





## టిడిపి సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** జాతీయ టిడిపి అధ్యక్షులు, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు,రాష్ట్ర అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్ పిలుపుమేరకు టిడిపి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీ వెంకట శివుడు యాదవ్, ముండిమడుగు కేశవరెడ్డి ఆరు మండలాల టిడిపి నాయకులు, బూత్,క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రసంగిస్తూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి నాయకులు,కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదును పండగ వాతావరణం లాగా చేయాలని కోరారు. సభ్యత్వం కలిగిన ప్రతి ఒకరికి 5లక్షల రూపాయల బీమా,అదే విధంగా మృతి చెందిన కార్యకర్తల అంత్యక్రియలకు 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## కూటమి ప్రభుత్వం రావడంతో పల్లె పండుగ మొదలైంది : ఎమ్మెల్యే కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రజలు కష్టాలన్నీ అనుభవించి విసుగెత్తి కూటమి ప్రభుత్వం నికి పట్టం కట్టడంతోనే పల్లెల్లో పండగ మొదలైందని రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని మాల్యం గ్రామం నందు శ్రీ ఈశ్వర దేవాలయం దగ్గర 20 లక్షల తో సిమెంట్ రోడ్డు నిర్మించడానికి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కాలువ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో ప్రజల కష్టాలు తీరి పల్లెల్లో అభివృద్ధి అవుతానే పట్టణాలు అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాలలో రోడ్లు అద్వాన స్థితిని చూసి స్పందించిన కూటమి నాయకులు అభివృద్ధి పల్లెల నుంచే ప్రారంభం కావాలని పల్లె పండుగతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, నాయకులు ఆనంద్ రాజులు, శరబన్న గౌడ, గాజుల నారాయణ, గాజుల విజయ్ కుమార్, గాజుల శ్రీనివాసులు, యల్లప్ప, క్రిష్టప్ప, అశోక్ కుమార్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోండి

### పిఏబిఆర్ డ్యామ్‌లోని తాగునీటి పథకాలను పరిశీలించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశించారు. సోమవారం డ్యాం లోని తాగు నీటి ప్రాజెక్టులను ఆర్థిక శాఖ మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తాగినీటి సమస్య మొదలైందని ఇప్పటినుంచే తాగునీటి సమస్య రాకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను సూచించారు. శ్రీరామ్ రెడ్డి తాగునీటి ప్రాజెక్టు నుంచి రా వాటర్ తీసుకుని ఉరవకొండ నియోజకవర్గం వర్గానికి సరఫరా అయ్యే తాగునీటి పథకంలో శుద్ధిచేసి గ్రామాలకు నీటిని అందించడంలో వేగవంతం చేయాలి అన్నారు. నీలకంఠాపురం శ్రీరామ్ రెడ్డి క్లియర్ వాటర్ పంపులను, మోటార్లను పరిశీలించారుకూడేరు స్కీం కి సంబంధించి ఎం ఎస్ఆర్‌డి డబ్ల్యూపి ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు తీసుకుంటున్న 5ఎంఎల్‌డి వాటర్ సరిపడా నందువల్ల ఇది 15ఎంఎల్‌డిగా తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. రాపిడ్ సాండ్ ఫిల్టర్స్ దగ్గర 24వాల్వ్‌స్ రీప్లేస్ చేయాలి, పిఎబిఆర్ డ్యామ్ నుంచి ఒక 350 హెచ్‌పి మోటార్ ద్వారా నీరు కూడేరు మండలంకి, ఇంకొక 350హెచ్‌పి మోటార్ ద్వారా నీరు ఉదరివికొండ పైన ఉన్న జి ఎల్ బి ఆర్ నుండి ఉరవకొండకు ఒక సపరేట్ లైన్ రన్ చేయవలసిందిగా ఆజ్ఞాపించారు. ఈ కార్యక్రమానికి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మురళీధర్, ఎస్ ఎస్‌టి డిఇఇ రామారావు, ఓఅండ్ఎం డిఇఇ శ్రీనివాసులు, ఉరవకొండ డిఇఇ అంజుమన్ సఫిన్, జెఇఎస్ చౌదరి, జ్ఞాన భార్గవ్ ముజామిల్, హర్ష, శివకుమార్, ఎస్ఇఆర్‌డబ్ల్యూఎస్, డిఇఇ, ఎస్ఎస్‌టి, డిఇఇ రాయదుర్గం, ఉరవకొండ, జెఇఎస్, ఆఫ్ ఎస్ఎస్‌టి, ఉరవకొండ కోడేరు, వజ్రకరూరు బెలుగుప్ప, విడపనకల్లు మండల అధికారులు పాల్గొన్నారు.








# క్రీడాస్ఫూర్తిని పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలబాలికల రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంటుకు ముఖ్య అతిథులుగా హాజరైన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి, రాష్ట్ర శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. తొలుత 26 జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారుల జట్టులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురూ క్రీడాజ్యోతిని వెలిగించి ,ఈ టోర్నమెంటును ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తుందని, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లోనూ కేవీకేలు, ఇండోర్ స్టేడియంలు, అవుట్‌డోర్ స్టేడియంలు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. హిందూపురం నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే బాలయ్య కృషి చేస్తున్నారని, ముఖ్యంగా ప్రోకబడ్డీకి ఆయన స్టేట్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండి కబడ్డీని ప్రోత్సహిస్తున్నారన్నారు. క్రీడల పట్ల ఎమ్మెల్యే బాలకృష్ణ చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా వికాస కేంద్రాలు, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంల నిర్మాణాలకు చర్యలు తీసుకున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే వాటికి పునాదులు పడి 80శాతం పనులు కూడా పూర్తయ్యాయన్నారు. కానీ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్పోర్ట్స్ పనులన్నింటినీ త్వరలోనే పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, కేంద్ర ప్రభుత్వం కూడా ఖేలో ఇండియా పేరుతో క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కుగ్రామాల నుంచి సైతం క్రీడాకారులను గుర్తిస్తామని, అలాగే అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేసేలా సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి సారిస్తున్నారన్నారు. దానిలో భాగంగానే పీపీపీ విధానం, సీఎస్ఆర్ ఫండ్స్ సేకరణకు చర్యలు తీసుకున్నారన్నారు.

### క్రీడలపైనా మొగ్గు చూపాలి..

ఈ సందర్భంగా నందమూరి వసుంధర దేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా మొగ్గు చూపాలని, క్రీడల వల్ల మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని నందమూరి వసుంధరదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె క్రీడాకారులను ఒక్కొక్కరినీ పరిచయం చేసుకుని ప్రోత్సహించారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.

### డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారులతో సమీక్ష..

క్రీడారంగం అభివృద్ధిపై సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా ఉన్నారని, ఆయన అంచనాలను అందుకునేలా శాప్ అధికారులు, ఉద్యోగులు పనిచేయాలని శాప్ ఛైర్మన్ వివరించారు. హిందూపురంలో శాప్ ఉద్యోగులు, సిబ్బందితో ఆయన సమీక్షించారు. శ్రీసత్యసాయి జిల్లాను క్రీడల్లో ముందుంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. అనంతరం క్రీడా వికాస కేంద్రాలు, స్టేడియంలు, స్పోర్ట్స్ విలేజీలు, స్పోర్ట్స్ పాలసీలు, పీపీపీ విధానం, సీఎస్ఆర్ ఫండ్స్‌కు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. అనంతరం నందమూరి వసుంధర దేవి వాలీబాల్ టోర్నమెంట్ తొలి బంతిని వేసి క్రీడలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, స్థానిక తెలుగుదేశం నాయకులు, కౌన్సిలర్లు , పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు , నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రాయంపల్లి ఉపాధి పనుల్లో బహిర్గతమైన

# భారీ అవినీతి అక్రమాలు

### రెండు రోజుల క్రితం జరిగిన గ్రామసభలో బట్టబయలైన విస్తుపోయే నిజాలు

- క్షేత్రస్థాయి సిబ్బంది భూస్వాములు, బడా వ్యాపారులను ఉపాధి కూలీలుగా మార్చేశారు
- హైదరాబాదు, బెంగళూరు నగరాల్లో ఉన్న కుటుంబాల పేరు మీద బిల్లులు స్వాహా
- ఎలాంటి ఫారం పాండ్ పనులు చేయకుండానే ప్రభుత్వ సొమ్ములు బొక్కేశారు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని రాయంపల్లి గ్రామ పరిధిలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో భారీగా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు కూలీలు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2023 ఏప్రిల్ 1 నుంచి2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు రోజుల క్రితం జరిగిన గ్రామసభలో డిఆర్పి మారుతి ఉపాధి పనుల వివరాలను వెల్లడించగా విస్తుపోయే నిజాలు బహిర్గతమయ్యాయి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భాగంగా చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు బట్టబయలు అయ్యాయి. దీంతో కూలీలతో పాటు గ్రామస్తులు ఉపాధి అధికారులు, సిబ్బందిపై కన్నెర్ర చేశారు. గత అధికార వైకాపా నాయకులతో అంట కాగిన ఉపాధి సిబ్బంది, అధికారులు ఉపాధి హామీ పనుల పేరుతో లక్షలాది రూపాయలు దారి మళ్లించారని కూలీలు ఆక్రోషం వ్యక్తం చేశారు. అక్రమంగా దిగి మింగిన ప్రజాధనాన్ని నేడు జరిగే ప్రజా వేదికలో వారి చేత కక్కించాలని, అవినీతి అక్రమాలకు తెరతీసిన ఉపాధి సిబ్బంది, అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని కొందరి కోటీశ్వరుల పేరుతో ఉపాధి బిల్లులు స్వాహా చేసినట్లు తేటతెల్లమైంది.




అడిగేవారు ఎవరూ లేరని హైదరాబాదు, బెంగళూరు నగరాల్లో ఉన్న కుటుంబాల పేరు మీద దర్జాగా బిల్లులు స్వాహా చేశారు. భూస్వాములు, బడా వ్యాపారులను ఉపాధి కూలీలుగా మార్చి వారి పేరు మీద బిల్లులు కాజేశారు. ఎలాంటి పనులు చేయకుండా అంగన్వాడీ సహాయకులు, గ్రామ వాలంటీర్ల తో పాటు వారి కుటుంబాలు ఉపాధి పనులకు వెళ్లినట్లు మాయాజాలం సృష్టించి వారి పేరు మీద ఎలాంటి దాపరికం లేకుండా ప్రభుత్వ సొమ్ములు నొక్కేశారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పారం పాండ్ పనులు జరగకుండానే గ్రామ పొలాల్లో నీటి కుంట పనులు జరిగినట్లు రికార్డులను నమోదు చేసి, గతంలో చేసిన పనులను చూపించి పెద్ద ఎత్తున నిధులు కాజేసినట్లు గుర్తించిన కూలీలు నివ్వెర పోయారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు గ్రామంలో 35 ఉపాధి పనులు జరగగా వాటికి రూ 44 లక్షల 73 వేల 893ల చొప్పున చెల్లింపులు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది. గ్రామంలో జరిగిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనుల పరిశీలనలో మండల స్థాయి ఉపాధి అధికారుల పర్యవేక్షణ లోపించిందని, క్షేత్రస్థాయి సిబ్బందితో కుమ్మక్కైన ఉపాధి అధికారులు మస్టర్‌లలో కూలీల సంతకాలు లేకుండానే చెల్లింపులు చేసినట్లు ఉపాధి కూలీలు వాపోయారు. మరో 34 మంది బోగస్ పేర్లను మస్టర్స్ లో నమోదు చేసి బిల్లుల పేరుతో రూ లక్షల్లో సొమ్ములు స్వాహా చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో జరిగే పనులపై ఉపాధి అధికారులు కన్నెత్తి కూడా చూడకుండా ఎక్కడో కూర్చుని తప్పుడు రికార్డులు తయారుచేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామ పరిధిలో జరిగిన అవినీతి అక్రమాల్లో ఉపాధి సిబ్బంది, అధికారులు అడ్డంగా దొరికిపోయారని, ఇక్కడ బహిర్గతమైన అవినీతి తంతును నేడు (మంగళవారం) జరిగే ప్రజా వేదికలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్కడ అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొని, ప్రభుత్వ సొమ్ములు రికవరీ చేసే విధంగా తమ వంతు బాధ్యత వహించాలని సామాజిక సిబ్బందిని కూలీలు, గ్రామస్తులు డిమాండ్ చేశారు.



## 25 వరకు ఉచిత డీఎస్సీ శిక్షణ దరఖాస్తు గడువు పొడిగింపు

**– జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి కుష్బు కొఠారి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా నిరుపేద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయాలతో డీఎస్సీ శిక్షణ ఇవ్వడానికి పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రైవేటు శిక్షణ సంస్థల యాజమన్యాలు, అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 25 వరకు గడువు పొడగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి కుష్బు కొఠారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలుత శిక్షణా సంస్థల యజమానులు , అభ్యర్థులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 21వ తేదీ తుది గడువుగా నిర్ణయించగా, మరికొంత కాలం పొడగించాలని ఉద్దేశంతో ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకునేందుకు జ్ఞానభూమి వెబ్ పోర్టల్లో సేవలను అందుబాటులో ఉంటాయని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు లావణ్య వేణి తెలియజేశారని కుష్బు కొఠారి తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు, శిక్షణ సంస్థల యాజమాన్యాలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## జాతీయ సహాయనిధి ద్వారా బాధితులకు ఆర్థిక సాయం

పుట్టపర్తి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో నివసిస్తున్న కొన్ని కుటుంబాలు (పెళ్లి బృందం) 2022 మార్చి 26న ప్రత్యేక బస్సులో ధర్మవరం నుండి బయలుదేరాయి. తిరుపతిలో జరిగే పెళ్ళికి వెళుతుండగా భాకరాపేట ఘాట్ రోడ్డులో రాత్రి 11 గంటల సమయంలో బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. 51 మందితో పెళ్లి బృందం ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురి కావడంతో నాడు పదిమంది చనిపోయారు. 41 మంది క్షతగాత్రులయ్యారు. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. ప్రస్తుత జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చొరవ తీసుకున్నారు. మృతి చెందిన వారిలో ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ. 50 వేలు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలో ఈనెల 18న జమ చేసినట్టు జిల్లా కలెక్టర్ చేతన్ తెలిపారు.

## నగర పాలక సంస్థ పదోన్నతుల్లో ఎస్సీ ఉద్యోగులకు న్యాయం చేయాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగర పాలక సంస్థల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఎస్సీ ఉద్యోగులకు పదోన్న తుల్లో అన్యాయం జరుగుతుందని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయ కులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్వోకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పనిచేస్తున్న ఎస్సీ ఉద్యోగస్తులకు అన్ని విద్యా అర్హతలు ఉన్నప్పటికీ పదోన్నతులు ఆర్ఓ,ఆర్ఐలు నియమించుటలో అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ఉద్యోగి ఒక తమ క్యాడర్లో మినిమం మూడు సంవత్సరాలు మాత్రమే పనిచే యాలన్నారు. అయితే నగర పాలక సంస్థలో ఆర్ఓ, ఆర్ఏలకు కొందరు ఆరు సం వత్సరాలు పైబడి అక్కడే స్థిరంగా పనిచేస్తున్నారని, దీంతో అన్ని విద్యార్హతలు ఉన్న ఎస్సీ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, న్యాయం చేయాలని డిఆర్వోను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సి తిరుపాల్, అధ్యక్షులు ఎం అజయ్ బాబు, ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్, వెంకట నరసయ్య,ఓబులేసు, రామంజి శివ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలి




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నా యకులు డిమాండ్ చేశా రు. సోమవారం నగర పాలక సంస్థ ఎదుట ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ నగర పాలక సంస్థలో కార్మికులకు సరిపడ పనిముట్లు ఇవ్వకుంటే వారు ఏ విధంగా పనిచేయాల న్నారు. పనిముట్లు తెప్పించే విషయంలో, వాటర్ వర్క్స్ చేయించే దానిలో అవినీతికి పాల్పడ్డారని జరుగుతున్న ప్రచారాన్ని నిగ్గుతేల్చే విధంగా కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోకుండా 2 సం,ల నుండి పెండింగ్ పెట్టార న్నారు. డెత్ క్లైములు అలానే ఉన్నాయన్నారు, కార్మికులకు అధికారుల నుండి పనివత్తిడి పెరిగిపోయిందని నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే దశలవారి ఆందోళనకు దిగుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, జిల్లా నాయకులు నాగరాజు, ప్రసాద్, శివకృష్ణ, నాగేంద్ర బాబు, రఫీ, అసేన్, రామాంజినేయులు, ఎర్రప్ప, దేవమ్మ, నాయుడు, కాంతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలకు హద్దే లేదు..

- ప్రతి గ్రామం నుంచి అలాంటి ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయి.. - ప్రజా రెవెన్యూ దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత..
- రైతులకు, బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశం.. - ప్రజాదర్బార్ లో 178 దరఖాస్తులు స్వీకరణ

**రామగిరి మేజర్ న్యూస్ :** జగన్ రెడ్డి హయాంలో జరిగిన భూ ఆక్రమణలకు హద్దే లేకుండా పోయిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రామగిరి మండలకేంద్రంలో ప్రజా రెవెన్యూ దర్బార్ భూ సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ధర్మవరం ఆర్డిఓ మహేష్ , మండల రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి రైతులు బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ బాధలు చెప్పుకున్నారు. ఇందులో ఎక్కువగా రైతులకు చెందిన భూములను మరొకరు ఆన్లైన్ లో పేర్లు మార్చుకొని కబ్జా చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. అసలు రైతు ప్రమేయం లేకుండా పొలాలు మరొకరు పేరు మీద ఎలా వెళ్లాయన్నదానిపై పరిటాల సునీత ఆరా తీశారు. అలాగే మరికొందరు సరిహద్దు సమస్యల గురించి కూడా ఫిర్యాదులు చేశారు. జగనన్న భూ సర్వేలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. మొత్తం 178మంది తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే పరిటాల సునీతకు అందజేశారు. కచ్చితంగా తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకి పరిష్కారం చూపిస్తామని భరోసా ఇచ్చారు. మిగిలిన మండల కేంద్రాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని



పరిటాల సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, ఎల్ నారాయణ చౌదరి, మాజీ ఎంపీపీ పరందామయాదవ్, హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య, కన్వీనర్ సుధాకర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పేపర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు.. కుటుంబానికే భరోసా

- పార్టీ నుంచి గుర్తింపే కాదు.. వ్యక్తిగతంగా ఉపయోగం
- టీడీపీ సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్
- విస్తృతంగా అవగాహన కల్పించాలని శ్రేణులకు సూచన

**కదిరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అంటే కేవలం గుర్తింపు మాత్రమే కాదని.. పార్టీ సభ్యత్వం ఒక కుటుంబానికే భరోసా లాంటిదని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. సోమవారం కదిరి మదనపల్లి రోడ్డు లో గల పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు టీడీపీ సభ్యత్వ నమో దు పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ లు, వార్డు ఇన్చార్జి లు, మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు, ముఖ్యనాయకులు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు యొక్క ప్రధాన్యత తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ తో వంద రూపాయలతో సభ్యత్వ తీసుకుంటే.. రెండేళ్ల పాటు రూ. 2లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉండే దని.. కానీ ఇప్పుడు అదే రూ.100 రూపాయలతో 5లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించే అంశంపై ఈనెల 18వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చే అవకాశం ఉందన్నా రు. కుటుంబ పెద్ద దుర దృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే.. వారి పిల్లల చదువులు, ఉద్యో గాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుంద న్నారు. లక్ష రూపా యలు చెల్లిస్తే.. శాశ్వత సభ్యత్వం ఉంటుంద న్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు,



పార్టీని నమ్మిన వారికి అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చొరవ తీసుకున్నా రన్నారు. పార్టీలో ఏవై నా పదవులు కావా లన్నా.. లేదా ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండాలన్నా.. సభ్య త్వ నమోదు తప్పని సరి అన్నారు. త్వరలో క్లస్టర్ ఇన్ ఛార్జి, యూనిట్ ఇన్ ఛార్జి , పోలింగ్ బూత్ ఇన్ ఛార్జిలకు టెలిగ్రామ్ బాట్ ద్వారా టిడిపి సభ్యత్వం నమోదుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతకంటే ముందుగా సభ్యత్వ నమోదుపై విస్తృతంగా అవగా హన కల్పించాలని ఎమ్మెల్యే కందికుంట నాయకులకు సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు అహ్మద్ అలీ, బండారు మనోహర్ నాయుడు, కే.ఎస్.బహవుద్దిన్, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, కౌన్సిలర్లు, నాయకులు, మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని పలువురు బాధిత కుటుంబాలకు మంజూరైన చెక్కు లను సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు అందజేశారు. నియోజకవర్గంలోని 12 మందికి సీఎంఆర్ ద్వారా చెక్కుల మంజూరు కాగా వారికి అందించడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రమా దాలలో గాయపడిన, పేదల సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవడా నికి ఈ సహాయం అందజేసినట్లు వివరిం చారు. తమకు ఆర్థికంగా సాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ కు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి రైఫిల్ షూట్ పోటీలకు ఎంపికైన అనంత విద్యార్థి తీక్షణ్ సాయి

అనంతపురము మేజర్ న్యూస్ : ఇటీవల రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి రైఫిల్ షూట్ పోటీలలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి వి.తీక్షణ్ సాయి అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తీక్షణ్ సాయి అనంతపురం టవర్ క్లాక్ వద్ద గల శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి



చదువుతున్నాడు. జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ లో అండర్ 14 విభాగంలో ద్వితీయ స్థానం పొందిన తీక్షన్ రాష్ట్రస్థాయిలో జిల్లా పేరును నిలబెట్టాడు. రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తీక్షణ్ సాయి కి ఉత్తమమైన తర్ఫీదు ఇచ్చి ప్రోత్సహించిన ఆర్యన్ షూటింగ్ అకాడమీ అధినేత, కొచ్ శ్రీకాంత్, శ్రీనివాసులుకు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. ఇకపోతే డిసెంబర్లో భూపాల్ లో జాతీయస్థాయి రైపిల్ షూటింగ్ పోటీలు జరగనున్నాయి. జాతీయస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని నిలబెట్టాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అమరుల ఆశయాల స్ఫూర్తితో పునరంకితమవుదాం





**ధర్మవరం మేజర్ న్యూస్:** అమరుల ఆశయాల స్ఫూర్తితో పునరం కితమవుదామని ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు, వన్ టౌన్ , టూటౌన్ సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డ ప్పులు పేర్కొన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి వారు సెల్యూట్ చేసి అనంతరం ఎస్ఐ గోపీకుమార్, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరాముడు, సిబ్బంది, విద్యార్థుల చేత అమరవీరుల స్థూపానికి పూలమాల వేయించారు.అనంతరం రెండు నిమిషాలు మౌనంపాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరిరక్షణ, తీవ్రవాదులు, ఉగ్రవాదులు, మతచాందన వాదులు. అసాంఘిక శక్తుల నుంచి సామాన్య మానవులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారన్నారు. ప్రతి పోలీసు దేశానికి వెన్నెముక లాంటివాడన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో సిబ్బంది,పలువురు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ఐ కేతన్న తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- ఎమ్మార్సీ ఎదుట సీఐటీయూ, కార్మికులు నిరసన**



**ధర్మవరం మేజర్ న్యూస్:** తమ సమస్యలను పరిష్కరించడం టూ సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్యకార్మికులు సీఐటీయూ నాయకులతో కలిసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఒకరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భం గా సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛభారత్ పేరుతో కార్మికులను ప్రభుత్వ పాఠశాలల శానిటేషన్ అమలు చేస్తూ వారికి కేవలం రూ.6వేలు మాత్రమే వేతనాన్ని ఇస్తున్నారని, అదే విధంగా కం టెనెంట్ఆయాలకు రూ.4వేలు ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేనేత, వృద్ధులకు ప్రతి నెల ఒకటో తేదీ 4 వేల రూపాయలు వికలాంగులకు 6 వేలు ఇంటి వద్దకు వెళ్లి ఇస్తూ వారిని ఆదుకుంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల కుటుంబాలను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించడం, పెండింగ్ వేతనాలు అందించడం, ఇంటి స్థలాలు కావాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ 2 గోపాల్ నాయక్ కు అందించారు. ఈ దీక్షలో నాగవేణి, జయమ్మ, చౌడమ్మ, ముంతాజ్ పాల్గొన్నారు.

## రెండు దుకాణాలలో చోరీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో చోరీలు జరుగుతూనే ఉన్నాయి, దొంగలు పైకప్పు రేకులు వేసిన దుకాణాలే టార్గెట్గా చేసుకొని దొంగతనాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసిరుతున్నారు. ఆది వారం రాత్రిలో పట్టణంలోని మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న చిత్రావతి నది ఒడ్డున గల షాన్వాజ్ ఎంటర్ప్రైజెస్ దాదా పీర్ మోటార్ మెకానిక్ షాపులో దాదాపు 5లక్షల విలువగల నాలుగు కొత్త మోటార్లు ఫ్యాన్లు వైర్ కాల్స్ కొళాయిలు ఇతర సామగ్రిని పైకప్పు రేకులు తొలగించి ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో బాధితుడు దాదా పీర్ పోలీసులకు సమాచారం అందించాడు. పక్కనే గల కలీం టీ స్టాల్ లో దాదాపు 26 వేల విలువగల సిగరెట్లు, 2 వేల విలువ గల కూల్ డ్రింక్స్ తో పాటు కొంత నగదును తాళాలు పగలగొట్టి ఎత్తుకెళ్లారు. దీంతో సిఐ బోయ శేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దుకాణాలే టార్గెట్గా చేసుకొని గోరంట్ల పట్టణంలో వరుస చోరీలు జరుగుతున్నాయని పోలీసులు రాత్రి వేళల్లో గస్తి నిర్వహించి కొత్త వ్యక్తులపై నిఘా ఉంచాలని దుకాణదారులు కోరు తున్నారు.

## మేజర్ పంచాయతీ ఇన్చార్జ్ కార్యదర్శిగా సతీష్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ఇన్చార్జ్ కార్యదర్శిగా సతీషును నియమిస్తూ మండల అభివృద్ధి అధికారి నరేంద్ర కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న కార్యదర్శి బాబురావు బదిలీపై మండల కేంద్రం రొళ్లకు వెళ్లారు. చిత్తూరు జిల్లా నుంచి కార్యదర్శి సుబ్రమణ్యంను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే సుబ్రమణ్యం ఇప్పటి వరకు విధుల్లో చేరలేదు. దీంతో సంజయ్ కుమారును ఇన్చార్జ్ కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఇన్చార్జ్ కార్యదర్శి సంజయ్ బాధ్యతలు చేపట్టారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**-సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ రహిమాన్, వ్యవసాయ ఏడి. కృష్ణయ్య**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గోట్లురు రైతు సేవా కేంద్రంలో ధర్మవరం మండల వ్యవసాయ శాఖ సిబ్బందికి సచివాలయ సిబ్బందికి సమాచారం హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ రెహ్మాన్ వ్యవసాయ శాఖ ఏడి కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం యొక్క ప్రాధాన్యత, చట్టంలోని పలు అంశాలను సిబ్బందికి వివరించడం జరిగింది. సమాచారం ఇవ్వడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా వివరించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సభ్యులు ఆయాజ్ భాష, లింగమయ్య, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలకు గత మూడు రోజుల నుండి విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు అమరుస్తున్నామని ట్రాన్స్కో ఏఈ రాజారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేటి వరకు 32మీటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ముందస్తుగా ప్రభుత్వ రంగ సంస్థలకు, ఆ పిమ్మట ప్రైవేటు రంగ సంస్థలకు కూడా విస్తరింప చేస్తామని ఆయన అన్నారు. ఈ విధానం వలన విద్యుత్తును ఆదా చేయడం తో మరెన్నో సౌలభ్యాలు ఉంటాయని ఆయన అన్నారు. అందులో భాగంగా వీధిలైట్లకు సోమవారం విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు అమర్చారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ వెంకటనారాయణ, సిబ్బంది ఆన్సర్, పంచాయతీ కార్యదర్శి అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### సొంత ఇంటి కోసం మాత్రమే

## ఉచిత ఇసుక పంపిణీ - ఆర్డిఓ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో ఎద్దుల బండి వాళ్లు ఉచితంగా ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతి ఉండెను. ఇందులో భాగంగానే ట్రాక్టర్ లో కూడా ఉచితంగా ఇసుకను తీసుకొని వెళ్ళుటకు అనుమతి కలదని ఆర్డిఓ మహేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం ఇల్లు కట్టుకొని యజమాని ఆధారంగా చేసుకొని యజమాని ద్వారానే ట్రాక్టర్లో ఉచిత ఇసుకను తీసుకొని వెళ్ళుటకు అనుమతి కలదని, ట్రాన్స్పోర్ట్ ఖర్చు మాకు సంబంధం లేదని తెలిపారు. సొంత ఇంటి నిర్మాణానికి మాత్రమే ఇసుకను ఉపయోగించాలని, అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అది కూడా ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే అనుమతించబడునని, టిప్పరకు ఎటువంటి పరిస్థితుల్లో అనుమతి లేదని వారు స్పష్టం చేశారు. తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో సీసీ రేవు, పిసి రేవు వద్ద నుండి ఉచితంగా ఇసుకను పొందే అవకాశం కూడా ఉందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## చిన్నారి మృతి బాధాకరం

**- టిడిపి నాయకులు సందా రాఘవ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఓ చిన్నారి మృతిచెందడం బాధాకరమని చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ పేర్కొ న్నారు.సత్యసాయినగర్ చెందిన అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె మోక్షిత్రశ్రీ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఉండటంతో ఆదివారం తిరుపతి సిమ్స్ కు తరలించారు. అయితే ఆ కుటుంబం ఆ చిన్నారి వైద్యం కోసం ఉన్న డబ్బుంతా ఖర్చు చేయడంతో సిమ్స్ ఆస్పత్రికి తరలించడం కోసం తమ వంతు సాయంగా రూ. 50000 చందా రాఘవ అందజేశారు. అక్కడవెళ్లి చికిత్సలు తీసుకునేలోపే నా బిడ్డ మృతిచెందారని ఆ తల్లిదండ్రులు వినిపిస్తున్న తీరు పలువురిని కాల్చివేసింది. ఈ విషయం తెలుసుకున్న సంధారాఘవ సోమవారం చిన్నారి మృతదేహాన్ని సందర్శించి తల్లిదండ్రులను ఓదార్చారు.

## నేడు రామగిరిలో విద్యుత్ అంతరాయం..

**రామగిరి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో కొన్ని మరమ్మత్తులు ఉన్నాయి అని విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు, లెవెన్ నాట్ ఫోర్ డివిజన్ అధ్యక్షుడు ముప్పాళ్ళ పరమేష్ తెలిపారు. మరమ్మత్తులు కొనసాగుతుండడం వలన మండల కేంద్రంలో నేడు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ,ప్రజలు ఇది గుర్తించాలని మనవి చేస్తున్నట్లు వారు తెలిపారు.

## కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మండల పరిష త్ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ఎంపీపీ ప్రమీల మూర్తి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ సమా వేశం కోరం లేక వాయిదా వేసిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలో 22 మంది ఎంపీటీసీలకు గాను కేవలం 6 మంది మాత్రమే సభ్యులు హాజరయ్యారు. అయితే 8 మంది ఉండాల్సి ఉండగా మరో ఇద్దరి కోసం దాదాపు గంటకు పైగా అధికారులు ఫోన్ల ద్వారా సమావేశానికి రావాలని నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే చివరకు కోరం లేకపోవడంతో ఎంపీడీవో నరేంద్ర కుమార్ మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఉదయం 10:30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అయితే సమావేశానికి జడ్పిటిసి పాలే జయరాం నాయక్,వైస్ ఎంపీపీ నాగభూషణ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా, ఎంపీడీవో నరేంద్ర కుమార్, తహసిల్దార్ మారుతి, విద్యుత్ శాఖ ఏ ఈ బాలకృష్ణ నాయక్ తో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సర్పంచులు పాలసముద్రం, ఒడిగేపల్లి, మల్లాపల్లి, గుంతపల్లి, కమ్మవారి పల్లి, రెడ్డిచెరువు పల్లి ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు.

## తహశీల్దారు, ఎంపీడీవోలకు సర్పంచ్ల సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మారుతి మరియు ఎంపీడీవో పి నరేంద్ర కుమార్ లకు మండలంలోని సర్పంచులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే సర్పంచులు తహశీల్దారు, ఎంపీడీవో లను పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సర్పంచులు అశ్వర్థ రెడ్డి, ప్రభాకర్ రావు, సర్పిరెడ్డి, నరసింహమూర్తి, ఆంజనేయులు, చిన్న గంగప్ప, వాసుదేవ నాయక్, ప్రమీల ముసలి రెడ్డి, గంగాధర్, ప్రభావతి ఆది, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల అద్దె బిల్లులు వెంటనే చెల్లించాలి

### – డ్రైవర్ సంఘం నేత సంజీవ్ గౌడ్

### – ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజుకు వినతిపత్రం అందజేత



**మడకశిర, మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో అద్దెకు తీసుకున్న వాహనాలకు సంబంధించి న అద్దె బిల్లులను వెంటనే చెల్లించాలి అని డ్రైవర్ల సంఘం నేత సంజీవ్ గౌడ్ ఎమ్మెల్యే రాజుకు విన్నవించారు. స్థానిక పట్టణంలోని సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యే రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో తీసుకున్న వాహనాలకు సంబంధించిన అద్దె బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన ఎమ్మెల్యే రాజును కోరారు. గతంలో ఎన్నికల సమయం లో వాహనాల అద్దె బిల్లులను అధికారులు నిధులు డ్రా చేసుకొని, స్వాహా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర నియోజకవర్గలలో ఇప్పటికే బిల్లులు చెల్లించారన్నారు. మడకశిరలో మాత్రం ఐదు నెలలు కావస్తున్న బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న గతంలో తాసిల్దార్ పట్టించుకోన్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. వెంటనే వాహనాల అద్దె బిల్లులు చెల్లించాలని ఎమ్మెల్యే రాజుకు ఆయన వినతిపత్రం ద్వారా తెలియజేశారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులాపురం పంచాయతీలో ఎనర్జీ సి నిధులు కింద అభివృద్ధి పనుల కు స్థానిక టిడిపి నాయకుడు ఓబులాపురం తాయప్ప సోమవారం భూమిపూజ చేసి పనుల ను ప్రారంభించారు. సందర్భంగా తాయప్ప మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి, డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పల్లెల్లో నిజమైన పండుగ అంటే అభివృద్ధి అని తాయప్ప అభిప్రాయపడ్డాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశులు, సీనియర్ నాయకుడు బసవరాజు.(బిబిర్ ) సోమన్న గౌడ, డీలర్ బోయపాటి రాజు, కందూరు దుర్గేష్, డార్లింగ్ బసవరాజ్, పాల్గొన్నారు.

## బొంతలపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం..

తనకల్లు, మేజర్ న్యూస్:మండలంలోని బొంతలపల్లి గ్రామంలో సోమవారం పొలం పిలుస్తోంది కార్య క్రమాన్ని నిర్వహిం చారు. గ్రామంలోని రైతులు సాగు చేసిన పంటలను ఎడిఏ సత్యనారాయణ పరిశీలించారు. రైతు జి. హరి వేరుశనగ పొలమును సంద ర్శించారు. వేరుశనగ లో యాజమాన్య పద్ధతులు పాటించిన రైతులను ఎంపిక చేసేందుకు ప్రయత్ని స్తున్నాము. వేరుశనగ లో మంచి యాజమా న్య పద్ధతులు పాటించిన రైతులను ఎంపిక చేసి తద్వారా ఆ రైతులకు ధృవీకరణ పత్రాలు అందించడా నికి ఎక్స్టర్నల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఆధ్వర్యంలో పొలంను పరిశీలిం చడం జరిగింది. రైతులు పండించిన పంటను బెంగళూరు లోని ల్యాబ్ కు ఏపీఎస్ఓపిసిఏ ద్వారా పంపించడానికి చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. పంటల్లో పురుగు మందు అవశేషాలు, రసాయనిక ఎరువుల అవశేషాలు ఎంత మోతాదులో ఉన్నాయో పరీక్షకు పంపించడానికి ప్రయత్నిస్తున్నామని ల్యాబ్ నుంచి నివేదిక వచ్చిన వెంటనే రైతులను ఎంపిక చేసి ధృవీకరణ పత్రాన్ని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి వ్యవసాయ సహాయ సంచాల కులు సత్యనారాయణ తర్వాత హనుమంతు సీ ఈ ఓ చౌడేశ్వరి, ఎఫ్పీఓ నళిని, బొంతలపల్లి ఎఫ్ఈఓ సభ్యురాలు, మండల వ్యవసాయ అధికారులు శ్రీహరి నాయక్, లక్ష్మీ ప్రియ, ఎంపీఈవో తో పాటు రైతులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగి..



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : తన బస్సులో ప్రయాణిస్తూ నగదు ఉన్న పర్సనల్ పోగొట్టుకున్న ప్రయా ణికుని కిపర్సును కదిరి డిపో ఆర్టీసీ డ్రైవర్ రమేష్ నాయుడు అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కదిరి నుంచి విజయవాడ వెళుతున్న బస్సులో ప్రయాణికుడు నగదు కలిగిన పర్సు పోగొట్టుకున్నాడు. తన గమ్యస్థానం వచ్చే సరికి బస్సు దిగి వెళ్ళిపోయాడు. ఇంటికెళ్లిన అనంతరం తన నగదు పర్సును చూసుకున్నాడు.అయితే తన జేబులోపర్సు లేదని బస్సులోని తన పర్సు పోయిందని తెలుసుకున్నాయనడ్రైవర్ రమేష్ కు సమాచారం అందిం చారు. బస్సు సీట్లలో వెతకగాపర్స్ డ్రైవర్ కు చిక్కింది. ప్రయాణికునికి తెలియ పరిచాడు. ప్రయాణికుడు తన నగదును,నగదు పర్సుని అందుకొని డ్రైవర్ రమేష్ నాయుడు నిజాయి తీని కొనియాడుతూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కండక్టర్ హరికుమార్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం

### – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సి గుండుమల – అధిక సంఖ్యలో ప్రజలు అందించిన వినతి పత్రాలు స్వీకరణ

**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని స్థానిక ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. స్థానిక పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల ఆధ్వర్యంలో సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలాలకు సంబంధించిన వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతిపత్రాలను వారు స్వీకరించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో అనేకమైన నూతన పింఛను మంజూరు మరియు తాగునీరు, సాగునీరు, వంటి సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రజలు అందించిన సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాజు




ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండమల, అన్ని శాఖల అధికారులు, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,, టిడిపి నాయకులు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్ట లేనివి : సిఐ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షణ, అసాంఘిక కార్యక లాపాల నిరోధించడం, పౌరుల ప్రాణాలు, ఆస్తులు, రక్షణ కోసం వీర సైనికుల్లా తమ ప్రాణాలు పణంగా పెట్టి అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని సోమవారం స్థానిక పివియస్ పాఠశాలలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం లో సిఐ శ్యామారావు తెలిపారు.సమాజంలో పౌరులకు ఎటువంటి సమస్య ఎదురైనా మొదట గుర్తుకు వచ్చే ది పోలీసులే అన్నారు. విద్రోహ చర్యలు , అలజడులు, ఆందో ళనలు నియంత్రిం చడం పౌరులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శాంతిభద్ర తలను కాపాడడానికి పోలీసులు అహర్ని శలు కృషి చేస్తున్నార న్నారు. విధి నిర్వహణ లో భాగంగా పోలీ సులు తమ ప్రాణాల ను ప్రజల కోసం త్యాగాలు చేశారన్నా రు. ఆధునిక సమాజం లో తలెత్తుతున్న సైబర్ క్రైమ్ నివారణ లోనూ, కిరాతకు దాడుల, మహిళల సంరక్షణ కోసం పోలీస్ శాఖలో పలు ఆధునిక పద్ధతులు అమలు జరుగుతున్నాయన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కోసం ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. అనం తరం స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించిన



పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో ప్రజలకు అందించే సేవలు సౌకర్యాలు భద్రత, ఫిర్యాదుల నమోదు, నేరస్తుల గుర్తింపు కోసం చేసే దర్యాప్తు పరికరాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు పోలీసులకు సంఘీభావం ప్రకటించి పోలీసు అమరవీరుల కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో పీవీఎస్ పాఠశాల చైర్మన్ పీవీఎస్ నాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నందమూరి వసుంధర దేవికి

### అభినందనలు తెలిపిన జిల్లా టిడిపి అధ్యక్షుడు

హిందూపురం మేజర్ న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి చిలమత్తూరు హిందూపురం పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు తోపాటు నారా లోకేష్ ,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులకు కొల్లకుంట అంజనప్ప కు ఎంతో సాన్నిత్యం ఉంది.నందమూరి కుటుంబం అంటే ఆయనకు ఎనలేని ప్రేమ బాలకృష్ణ విజయం కోసం ఆయన అహర్నిశలు కష్టపడి పని చేశారు.నందమూరి కుటుంబ సభ్యులు హిందూపురం వస్తున్నారుఅన్న విషయం తెలిస్తే చాలు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పలకరించడం జరుగుతుంది., నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎమ్మెల్యే బాలకృష్ణ కొల్ల కుంట అంజనప్పకు చాలా ఆప్యాయంగాపలకరిస్తారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షుడు పదవి కూడా ఇచ్చారు.ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రోత్సాహంతో హెరిటేజ్ వారి సహకారంతో పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడానికి కంప్యూటర్లు అందజేయడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు . ఈ సందర్భంగా వసుంధర దేవికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.



## జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు విద్యార్థిని ఎంపిక



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : జిల్లాస్థాయి కబడ్డీ జట్టుకు మండలంలోని టిఎన్ పల్లి హైస్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుహాసిని తెలిపారు. అనంతపు రంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో టిఎన్ పల్లి హైస్కూల్ చెందిన 9వ తరగతి విద్యార్థిని శిరీష ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థినికి ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైల్వే రోడ్డు వెడల్పులో అపోహలు వీడండి

### – మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు కౌన్సిల్ తీర్మానం మేరకు ఆర్ ఎస్ రోడ్డు విస్తీర్ణంలో 70 అడుగుల కే నిర్ధారించబడినదని రోడ్డుకి ఇరువైపులా 35ఇటు అటు 35 అడుగులతో అలాగే ఎన్టీఆర్ సర్కిల్ నందు 100 అడుగులతో రోడ్డు విస్తీర్ణ పనులు జరుగుతున్నాయని అందరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఆర్ఎస్ రోడ్డులో గల బాధితులకు తెలియజేశారు.



# పోలీసులు లేని సమాజాన్ని మనం ఊహించలేం : ఎమ్మెల్యే

- అనుక్షణం ప్రజల కోసం పాటుపడే వ్యక్తులు పోలీసులు.. - రాజకీయాలకతీతంగా పనిచేసి వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలి..
- పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు...

**రామగిరి మేజర్ న్యూస్:** పోలీసులు లేని సమాజాన్ని మనం ఎప్పటికీ ఊహించుకోలేమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం రామగిరి మండల కేంద్రంలో జరిగిన పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్ , రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్, పోలీసు అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు, ఎంపీడీవో ఆజాద్ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అమరవీరులకు పరిటాల సునీత ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజలు ప్రశాంతంగా పడుకుంటున్నారంటే అది పోలీసులు ఉన్నారనే ధైర్యంతోనేనని ఆమె అన్నారు. విధినిర్వహణలో ఎన్ని కష్టాలు ఎదురైనా.. వారు వాటిని లెక్కచేయకుండా పనిచేస్తుంటారన్నారు. అందుకే మనమంతా ఇంత ప్రశాంతంగా జీవిస్తున్నామని సునీత అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత




అని అన్నారు. రాజకీయాలకతీతంగా పోలీసులు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని... ప్రజలకు రక్షణగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు..

# ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం

## - అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో పోలీసు అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న, ఎమ్మెల్యేలు పల్లె సింధూర, ఎమ్మెస్ రాజు, హిందూపురం పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జిలు శైలజ రాకేష్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసుల సేవలు ఎనలేనివని కొనియాడారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధి నిర్వహణలో వీరోచితంగా పోరాడి అశువులు బాసిన పోలీసుల త్యాగం వెలకట్టలేనిదని ఎస్పీ రత్న పేర్కొన్నారు. సంఘ విద్రోహ శక్తుల ఆట కట్టించడంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమని తెలియజేశారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు. వారి కుటుంబాలకు




పోలీసు శాఖ నుంచి ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. వారం రోజులు పాటు చట్టాలు పోలీసుల విధుల పట్ల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఆయుధాల ప్రదర్శన సమాజంలో పోలీసుల పాత్ర గురించి వివిధ అవగాహన కార్యక్రమాల నిర్వహించనున్నట్లు తెలిపారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,


## నేడు కళ్యాణ్ జువెలర్స్ ప్రారంభించనున్న హీరో నాగార్జున

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన, ప్రముఖ ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్ అనంతపురంలో సరికొత్త షోరూమ్ ను ప్రారంభించనున్నట్లు సోమవారం ప్రకటించింది. బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున మంగళవారం ఉదయం 11:30 గంటలకు సరికొత్త షోరూమ్ని ప్రారంభించను న్నారు. ప్రస్తుతం, ఈ ఆభరణాల బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ లో ని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కడప వంటి అన్ని ప్రధాన మార్కెట్లతో సహా అనేక ప్రదేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ షోరూమ్లు కళ్యాణ్ జ్యువెలర్స్ ఆభరణాల కలెక్షన్ ల నుండి విస్తృత శ్రేణి డిజైన్లు ప్రదర్శించనున్నారు.




## సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు చర్యలు : కలెక్టర్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణపై గెజిట్ ఏటీఆర్ నెం.16/2024 తేదీ 21.10.24 తేదీన విడుదల. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా స్థాయిలో మైనర్ ఇరిగేషన్ 214 సంఘాలు ఉన్నాయని, మీడియం ఇరిగేషన్ సంఘాలు 16 ఉన్నాయని మొత్తం 230 సంఘాలు ఉన్నాయన్నారు. నవంబర్ 21 తేదీ నుండి 23వ తేదీ వరకు సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధాకృష్ణ, డిఈ గంగాద్రి, ఏఈఈ జమునా బాయ్ పాల్గొన్నారు.

## రూ.10 నాణేల చెల్లుబాటుపై ఇండియన్ బ్యాంక్ అవగాహనా కార్యక్రమాలు



అనంతపురం, మేజర్ న్యూస్ : బ్యాంక్ సమన్వయంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ 10 నాణేల అంగీకారంపై పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ని ప్రారంభించిందని ఇండియన్ బ్యాంక్ శ్రీనివాస నగర్ బ్రాంచ్ మేనేజర్ సాయి కృష్ణ తెలిపారు. 10 నాణేలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వ్యాపారస్తుల వద్దకు వెళ్లి కరపత్రాలు ద్వారా ఈనెల 21, 22 యావత్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది అనంతపురం లో అవగాహన కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ చేపట్టిన వివిధ కార్యక్రమాల కొనసాగింపుగా, ఇండి యన్ బ్యాంక్ సమన్వయంతో 10 రూపాయల నాణేల స్వీకరణపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రచారాన్ని ప్రారంభించింది. 10 నాణేలను స్వీకరించడానికి వ్యాపారులు, చిన్న వ్యాపారాలు ప్రజలలో బాగా విముఖత కనిపిస్తోంది.

### చట్టపరంగా చెల్లుబాటుపై పాంప్లేట్స్..

ఇతర విషయాలతో పాటు, అవగాహన పాంప్లేట్స్ అతికించడం కోసం కనీసం పది మంది రిటైల్ కస్టమర్‌లు, పీఎం స్వానిధి లబ్ధిదారులు, చిన్న వ్యాపారం, కిరాణా దుకాణాలు మొదలైనవాటిని సంప్రదించడం, ?10 నాణేల చట్టపరమైన చెల్లుబాటును ఒక ప్రముఖ ప్రదేశంలో తిరిగి ధృవీకరించే ప్రచార కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిరిడి నగర్ బ్రాంచ్ మేనేజర్ మేనేజర్లు షేక్ జసీరా, కళ్యాణదుర్గం రోడ్ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు మరువలేనివి - ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జంతులూరు లోని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు 14వ పటాలము యందు పటాలము ఎస్పీ



ప్రభు కుమార్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం - 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రావణిశ్రీ పాల్గొన్నారు.దేశ రక్షణ కోసం ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు ఎమ్మెల్యే నివాళులర్పిం చారు.గత ప్రభుత్వంలో అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టడానికి డిప్యూటేషన్ పై ఉద్యోగరీత్యా వెళ్లి ఎర్రచం దనం ముఠా దాడిలో పోరాడి ప్రాణాలర్పించిన గణేష్ అనే స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ కుటుంబానికి 14వ బెటాలియన్ తరపున ఎమ్మెల్యే జ్ఞాపకను అందజేసి కానిస్టేబుల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన పోలీసులు ఎంతో ధైర్య సాహసాలతో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి,చట్టాన్ని రక్షిస్తూ,ప్రజా స్వామ్యాన్ని కాపాడుతూ, సమాజానికి అండగానిలుస్తున్నారు.ప్రజల కోసం,దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుంటు,పోలీసుల నిస్వార్థ సేవలకు,అంకిత భావాలకు కట్టుబడి ఉందామని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బేటాలియం సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగల

# ముఠాకు అడ్డా..

- -ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్
- -నిత్యం సెల్ఫోన్లు దొంగలిస్తున్న ముఠా
- - మచ్చుకైనా కనిపించని నిఘానేత్రాలు
- -ఆరునెల వ్యవధిలోనే 300పైగా సెల్ ఫోన్లు చోరీ





**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం బస్టాండ్ అంటేనే హడలెత్తిపోయే పరిస్థితి ప్రయాణికులకే కాదు డ్రైవర్, కండక్టర్లలోనూ ఏర్పడుతోంది. ఆదమరిస్తే చాలు కళ్లు మూసి కళ్లు తెరిసే లోగా సెల్ఫోన్లు మాయమవుతున్నాయి.ఈ పరిస్థితి నిన్న ఈ రోజుటిది కాదు గత కొన్ని నెలలుగా ఓ ప్రత్యేక ముఠా బస్టాండే టార్గెట్‌గాచేసుకుని సెల్ఫోన్లు దొంగలిస్తున్నా పట్టించుకునేనాధుడే కరువయ్యారు. ఇప్పటికి ఒకటికాదు రెండు కాదు వందల సంఖ్యలో సెల్ఫోన్లు దొంగలించినట్టు ఆర్టీసీ కార్మికులే పేర్కొనడం విశేషం. ఈ దొంగతనాలు కూడా ఎప్పుడు ఎక్కడ ఎలా చేయాలో దొంగలు బాగా కనిపెట్టినట్లు ఉంటుంది. కొన్ని బస్సులు ఆలస్యంగా బస్టాండుకు రావడం ఆ బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉండటం బస్సు ఎక్కి సీటు సంపాదించుకోవడం కోసం ఆత్రంగా ప్రయత్నించే తరుణంలో ఆ ప్రయాణికుల మధ్య పొంచి ఉన్న దొంగల ముఠా చాకచక్యంగా సెల్ ఫోన్ దొంగలించడం వెంటనే సెల్ఫోన్ ఆప్ చేయడం తో ఎంత ప్రయత్నించినా దొంగలను కనిపెట్టలేని పరిస్థితి బాధితుల్లో నెలకొంది.

**కానరాని నిఘా నేత్రాలు:-**

బస్టాండ్ అంటేనే వివిధ ప్రాంతాలకు చెందిన వారు ప్రయాణికులతో పాటు అసాంఘిక శక్తులు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితులలో నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు) ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ఏమైనా అసాంఘిక కార్యక్రమాలు గాని మరి ఏమైనా ఇబ్బందులు సృష్టించిన సీసీ కెమెరాలు ద్వారా తెలుసుకొని చర్యలు తీసుకోవడానికి వీలుంటుంది. అంతేకాదు బస్టాండులో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని కూడా సీసీ కెమెరాలు ద్వారా తెలుసుకునేందుకు వీలుంటుంది. కానీ ధర్మవరం బస్టాండ్ లో మాత్రం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వీటిని ఆసరాగా తీసుకున్న దొంగల ముఠా ఆర్టీసీ బస్టాండ్ ని లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. అందులో కూడా సెల్ ఫోన్ టార్గెట్గా తీసుకోవడం పలువురులో ఆందోళనకు గురి చేస్తోంది. కండక్టర్లు, డ్రైవర్లను సైతం దొంగల ముఠా వదిలిపెట్టలేదు. సెల్ ఫోన్లను దొంగలించలేదన్న రోజే కనిపించలేదంటే అక్కడ దొంగతనాలు ఏ స్థాయిలో ఉన్నాయో అసాంఘిక శక్తులు బస్టాండ్ ను ఏ విధంగా అడ్డగా మార్చుకున్నారో చెప్పకనే తెలుస్తోంది.బస్టాండుకు వచ్చిన పాత్రికేయులు సైతం దొంగల చేతిలో మోసపోయి తన సెల్ ఫోను సమర్పించుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ 6 నెలల వ్యవధిలో దాదాపు 300కు పైగా సెల్ఫోన్లో దొంగతనానికి గురికాగా అందులో ఆగస్టు నెల నుంచి దొంగల ముఠా మరింత విజృంభిస్తుంది. దీని కారణంగా బస్టాండ్ లో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల ప్రయాణికులు తమ సెల్ ఫోన్లను దొంగల ముఠా చాకచక్యంగా దొంగలిస్తూ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి ఏర్పడుతోంది.

**పట్టించుకోని అధికార యంత్రాంగం:-**

కొన్ని నెలల నుంచి ధర్మవరం బస్టాండును అడ్డాగా చేసుకుని దొంగల ముఠా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్న వాటి చర్యలకు అధికారులు పట్టించుకోక పోవడం పట్ల ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ సెల్ ఫోన్ లను దొంగతనం చేస్తారన్న భయంతో బస్టాండ్ లోకి రావాలంటే భయపడే పరిస్థితి ప్రయాణికుల్లో ఏర్పడుతోంది. సెల్ ఫోన్లను దొంగతనం గూర్చి బాధితులు కొందరు పిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల ఆర్టీసీ అధికారుల బాధ్యత రాహిత్యమే ప్రధాన కారణం గా నిలుస్తోంది. మరికొందరు చిల్లర దొంగలు కూడా అక్కడ లేకపోలేదు. బస్టాండ్ ఆవరణంలో కొందరు ప్రయాణికులు తమ లగేజ్ ని పక్కన పెట్టుకుని సెల్ఫోన్లో మాట్లాడుతుండగా ఆ బ్యాగును దొంగతనం చేయడం జరుగుతోందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. ఏది ఏమైనా ఆర్టీసీ బస్టాండ్ లో జరుగుతున్న చోరీలను అరికట్టాలంటే ఆర్టీసీ అధికారులు సెక్యూరిటీని ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల భద్రతకు కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# చేనేత సమస్యలపై స్పందించిన సంకారపు జయశ్రీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను చూసి జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయ శ్రీ స్పందించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేశవా నగర్ 8వ వార్డు వెళ్లి చేనేత కార్మికుల కుటుంబాలను వారు పరామర్శించి, వారు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు ఎనిమిదో వాడి ఇంచార్జ్ ధనుంజయ కూడా వెళ్లడం జరిగింది. తదుపరి ఇటీవల కొన్ని రోజులుగా వస్తున్న వర్షానికి మగ్గములోకి నీరు చేరడం వల్ల, చేనేత కార్మికులు ఎంత నష్టపోయారో అనే విషయాన్ని గ్రహించి వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంకారపు జయశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం నేతన్నలు పడుతున్న ఇబ్బందులు చెప్పలేని పరిస్థితిలో ఉండడం జరుగుతోందని తెలిపారు. మురికి కాలువల గుండా మురికి నీరు మగ్గం గుంతలోనికి చేరి మగ్గం తడవడంతో, డ్యామేజీఐ నేతన్నులు పెద్ద మొత్తంలో ఆదాయాన్ని నష్టపోతున్నారని, నష్టాన్ని కూడా చవిచూసి ఎలా బ్రతకాలో అని వారి ఆవేదన నన్ను కలిసి వేసిందని తెలిపారు. మగ్గం లోకి నీరు చేరడం గోడలు కూడా నాని కూలిపోవడానికి అవకాశం ఉందని, గోడలకు కూడా కరెంటు తగిలే అవకాశం ఉందని, దీంతో చేనేత కుటుంబ సభ్యులు కూడా ఈ విద్యుత్ శాఖకు గురి అయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ విషయాన్ని గతంలో మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితము లేదని వారు మండిపడ్డారు.



ఇప్పటివరకు జరిగిన నష్టానికి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని, చేనేతలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నేతన్నలు పెద్ద ఎత్తున తమ కష్టాలను నాతో చెప్పుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి ఇక్కడి విషయాన్ని ధర్మారం ఎమ్మార్వో కు, కమిషనర్ కు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.

## రక్తదానం

# మరొకరికి ప్రాణదానమవుతుంది: డిఎస్పీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అమరవీరుల దినోత్సవం ను పురస్కరించుకొని పట్టణంలో కళా జ్యోతి సర్కిల్ దగ్గర గవర్నమెంట్ హై స్కూల్



నందు పోలీసు అమరవీరులతో దినోత్సవ సందర్భంగా రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో ధర్మవరం పోలీస్ వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించారు అని తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా సబ్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీనివాసులు, వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప, రూరల్ ఏఎస్ఐ, ఎన్ నాగరాజు, 16వ వార్డు కౌన్సిలర్ కేత లోకేష్ సమక్షంలో దాదాపు 74 మంది రక్త దానం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వన్ టౌన్ సిఐ పి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఘనంగా అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది అలాగే పట్టణంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సమాజం కోసం భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తాం ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోనూ రక్తదానం గొప్పది. ఈరోజు ఇంత కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుముఖ్య అతిథులు సబ్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీనివాసులు, వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ టూ టౌన్ సిఐ రెడ్డప్ప రూరల్ ఏ ఎస్ ఐ నాగరాజు కేత లోకేష్. హెచ్డిఎఫ్ బ్యాంక్ సుబ్బరాయుడు సిబ్బంది రజిని ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్ రక్త బంధం ట్రస్టు సభ్యులు ఉదయ్ కుమార్ జయప్రకాష్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయలచెరువు గ్రామం లయన్స్ క్లబ్ కార్యాలయ ఆవరణ యందు సోమవారం లయన్స్ లియో క్లబ్ ఆధ్వర్యంలో ఆర్‌డిటి సహకారంతో మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తాడిపత్రి డిఎస్పీ రామకృష్ణ, యాడికి సిఐ ఈరన్న లు పాల్గొన్నారు. పోలీసు




అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. ఒక వ్యక్తి ఐదు నిమిషాలు వెచ్చించి ఇచ్చే రక్త దానం వలన మరొక వ్యక్తి నిండు జీవితం ఇచ్చిన వారమవుతామని, ఎంతోమంది సరైన సమయంలో రక్తం అందక చనిపోతున్నారని అలాంటి వారి కోసము ఆర్డిటి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు డీఎస్పీ రామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో 65 మంది సభ్యులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన సభ్యులకు పోలీసు అధికారుల చేతులమీదుగా ప్రశంసా పత్రము ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ రవికుమార్ రెడ్డి, రవి ప్రసాద్, సత్యనారాయణ, ఇస్మాయిల్, రామ్మోహన్ రెడ్డి, కూచి సూర్యనారాయణ, కత్తి రమేష్, శేషానంద రెడ్డి, మురళీకృష్ణ అల్లా బకాష్, రాజశేఖర్, ప్రసాద్, వికాస్ స్కూల్ రామకృష్ణ, నిదనాడు రామకృష్ణ, లియో అధ్యక్షులు మంజునాథ, ప్రవీణ్ గ్రామ పెద్దలు రామ్మోహన్ రెడ్డి, హరి, చందన రామాంజనేయులు, రంగనాథ్, సంజు, లయన్స్ లియో సభ్యులు ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని

# పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి వసుంధర దేవి

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ముదిరెడ్డిపల్లి లో ఇటీవల ప్రముఖ వ్యాపార వేత్త పల్లా లక్ష్మీనారాయణ మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి సోమవారం వారి స్వగృహంలో పరామర్శించారు. ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని టిడిపి



నాయకులు పల్లా లక్ష్మి కుమార్ ఆయన సోదరులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ కు పల్లా కుటుంబానికి ఎల్లప్పుడూ బాలయ్య అండగా ఉంటారని వసుంధర దేవి అన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల కట్టడికి జిల్లా పోలీస్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు

- జిల్లా ఎస్పీ ఆదేశాలతో ముందస్తు చర్యలు చేపట్టిన పోలీసులు
- కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు, పల్లె నిద్రలు, లాడ్జిలు, దాబాలలో విస్తృత తనిఖీలు
- బహిరంగ మద్యపానం, మట్కా, పేకాట, నాటుసారా నియంత్రణలపై ప్రత్యేక దృష్టి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడ వల్ల దాదాపుగా ఇవి నియంత్రణలోకి వస్తాయనే భావనతో జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు, సిబ్బందిచే విస్తృత తనిఖీలు చేయిస్తున్నారు. ఏ రోజుకారోజు పోలీసులు దేనిపై ఫోకస్ పెట్టి చెకింగులు నిర్వహించాలో ఎస్పీ సిద్ధం చేయించి ఆ ప్రణాళికలను కార్యాచరణకు పంపుతున్నారు. వాటి వివరాలు.. మట్కా, పేకాటలపై దాడులు : పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలను ఛిద్రం చేసే మట్కా, పేకాటలపై పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. గత వారంలో మట్కా స్థావరాలపై దాడులు చేపట్టి 18 కేసులు నమోదు చేసి 27 మందిని అరెస్టు చేశారు. వీరి నుండి రూ. 3,31,660 /- నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 23 కేసులు నమోదు, 85 మందిని అరెస్టు చేశారు. పేకాటరాయుళ్ల నుండి రూ 2,89,240/- నగదు సీజ్ చేశారు. రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై చర్యలు : రోడ్డు ప్రమాదాలకు సింహభాగం కారణమైన రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై జిల్లా పోలీసులు కొరడా ఝులిపించారు. ఈ ఉల్లంఘనలపై 3253 ఈ చలానాలు జారీ చేసి రూ. 7,51,736/- ఫైన్ వేశారు. బహిరంగ మద్యపానంపై చర్యలు : జిల్లాలో పోలీసులు బహిరంగ మద్యపానంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అనంతపురం నగరంతో పాటు మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాల శివారు ప్రాంతాలతో పాటు మిగితా వల్నరబుల్ ప్రదేశాలలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి గత వారంలో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న 373 మందిని పట్టుకున్నా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు : గత వారం రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 5 పోలీస్ సబ్ డివిజన్ పరిధుల్లోని సుమారు 95 గ్రామాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, పాత కేసుల్లోని నిందితులు, ట్రబుల్ మాంగర్స్ ఇళ్లు, కల్లం దొడ్లలో తనిఖీలు చేపట్టారు.

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

జిల్లాలో ఉన్న పోలీసు స్టేషన్లలో 35 పోలీసు స్టేషన్ల పరిధుల్లోని రౌడీషీటర్లను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. పాత పంథా వదలి సత్ప్రవర్తనతో జీవించాలని... మళ్లీ నేరాలు జోలికెళితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజిబుల్ పోలీసింగ్ : ప్రజల భద్రతకు భరోసా.. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి క్రమం తప్పకుండా వారం రోజుల పాటు విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. వీటితో పాటు బ్యాంకులు, ఏటిఎంలు, దేవాలయాలు భద్రత , లాడ్జిలు, దాబాల తనిఖీలు విస్తృతంగా నిర్వహించారు.

# ఎమ్మెల్యే కందికుంటను సన్మానించిన భవన నిర్మాణ కార్మికులు

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ ను పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయం లో కదిరి డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు అహ్మద్ అలీ, కార్మికులు పూల మాలలు వేసి దుశ్శాలువలు కప్పి ఘనంగా సన్మానిం చారు. ఎమ్మెల్యే కందు కంట వెంకటప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానం అమలు చేస్తు న్నట్లు తెలిపారు. ప్రతి నెల 200 కోట్లకు పైగా ఆదాయం ఉన్న కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, కోసం వారికి పనులు కల్పించాలని, భవన నిర్మాణ కార్మిక సంఘం ను ఉద్దేశంతో ఉచిత ఇసుక విధానాన్ని అమలుచేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరిం చారు. వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారని వారికి పనులు లేకుండా చేశారని విమర్శిం చారు. నెల రోజుల్లో ముఖ్యమంత్రి చంద్ర బాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరుగుతుం దని వివరించారు. దీపావళి పండుగ సందర్భంగా మహిళల కు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తు న్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం అధ్యక్షుడు అహ్మద్ అలీ మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసు కొచ్చిన నూతన ఇసుక పాలసీ కారణంగా ప్రతి కార్మికుడికి పని కల్పించినట్లు తెలియజేశారు. వైసిపి హయాంలో భవన నిర్మాణ కార్మిక రంగం కుదే లైందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లకు భవన నిర్మాణ కార్మిక సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు అహ్మద్ అలీ తెలిపారు. కార్యక్రమంలో కార్మికుల పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీల అమలు చేయాలి
### - సీపీఐ జిల్లా కార్యదర్శి సీ జాఫర్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ విమర్శించారు. సోమవారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని షాది ఖానాలో ఏర్పాటుచేసిన సిపిఐ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ మూడవసారి ఎన్నికల్లో బిజెపి కూటమికి 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని, మాట్లాడే స్వేచ్ఛ వాక్ స్వాతంత్రము, ఉన్న దేశం భారతదేశం అని ప్రజాస్వామ్య దేశంలో లౌకిక అనే పదాన్ని తొలగిస్తామని దుర్మార్గం మైనటువంటి కుట్రలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేల రూపాయలు అందించాలన్నారు. నిరుపేద, సామాన్య మధ్యతరగతి,ప్రజలు నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలు చుక్కలు తాకుతున్నాయని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య సిపిఐ మండల కార్యదర్శి వెంకట, రాముడు యాదవ్, మండల సహాయ కార్యదర్శి పోల రంగస్వామి, సిపిఐ నాయకులుతదితరులు పాల్గొన్నారు.




## బదలాయించిన భూమికి హక్కులు కల్పించండి



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయ నిర్మాణం కొరకు తన నుంచి సేకరించిన భూమికి బదులుగా తనకు బదలాయించిన భూమికి హక్కులు కల్పించాలని మాజీ సైనిక ఉద్యోగి ఉప్పల్ కోరారు. 2008లో ప్రభుత్వం తనకు కప్పల బండ పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 274-1%ఎ% లో 2.54 ఎకరాలు, సర్వేనెంబర్ 272-2%ఎ% లో 2.69 ఎకరాల భూమిని కేటాయించిందని, అప్పటినుంచి నేను ఆ భూమిని సాగు చేసుకుంటున్నాను అన్నారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం తనకు కేటాయించిన భూమిని తీసుకున్నదని, తనకు భూమి మార్పిడి కింద కప్పలబండ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 221-6 లో 2.02 ఎకరాల భూమి ఇచ్చే విధంగా రెవెన్యూ అధికారులు ఒప్పందం చేసుకున్నారన్నారు. తనకు బదిలాయించిన భూమికి హక్కులు కల్పించాలని మాజీ సైనిక ఉద్యోగి ఉప్పల్ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల దినోత్సవం లో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు విన్నవించారు.

## డిపిఓని కలిసిన అసోసియేషన్ సభ్యులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా పంచాయతీ అధికారి సమత నీ శ్రీ సత్య సాయి జిల్లా ఈ వో పీ ఆర్ డి అసోసియేషన్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వక ంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షురాలు నసీమా, బుక్కపట్నం ఈఓఆర్డి అశోక్ కుమార్ రెడ్డి, ధర్మవరం మమతా దేవి, తనకల్లు రాజశేఖర్ రెడ్డి, కొత్తచెరువు నటరాజ్, డిపి ఓని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీలలో నెలకొన్న సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి,అభివృద్ధి పనులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి సమస్యలు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో నిబద్ధత్వ వ్యవహరించాలని ఆమె కోరారు. ఆయా మండలాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైన తమ దృష్టికి తీసుకురావాలని లేదా మీరే నివృత్తి చేయాలని కోరారు.

## ఎన్నికల ముందు వాలంటీర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి - ఏఐవైఎఫ్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ఎక్కడ తొలగించమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ల వ్యవస్థను రోడ్డున పడేశారని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు ఏపీ వాలంటరీ అసోసియేషన్ అనుబంధ ఏఐవైఎఫ్ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ వాలంటరీ అసోసియేషన్ (ఏఐవైఎఫ్ ) జిల్లా కన్వీనర్ సంతోష్ కుమార్,కో కన్వీనర్ ఆనంద్ కుమార్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను తిరిగి వీధుల్లో కొనసాగించాలని ఎన్నికల హామీ ప్రకారం వాలంటీర్లకు పదివేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. బకాయి పడ్డ 4 నెలల గౌరవ వేతనాన్ని తక్షణమే చెల్లించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో గత 5 సంవత్సరాలు ప్రభుత్వ సంక్షేమ పథాకాలు. ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారధిలా వాలంటీర్స్ కీలకంగా వ్యవహరించడం జరిగిందన్నారు. ప్రతిపక్ష నేతగా నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో వాలంటీర్లను కోనసాగిస్తామని,10వేల రూపాయిలు గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల లో హామి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎర్పడి 100 రోజులు గడుస్తున్న నేటికి వాలంటీర్లకు సమస్య పరిష్కారం కోసం చర్చించలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాలెంటీర్లు కరణ, వెంకటేష్ ,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# బాధిత ప్రజలను పోలీసుస్టేషన్ల చుట్టూ తిప్పించుకోకుండా సకాలంలో పరిష్కారం చూపండి

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్ - జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 80 పిటీషన్లు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** బాధలు, సమస్యలుతో వచ్చే పిటీషనర్లను పోలీసు స్టేషన్ల చుట్టూ తిప్పుకోకుండా వారి పిటీషన్లకు సకాలంలో పరిష్కారం చూపాలని పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" లో జిల్లా ఎస్పీ 80 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పాల్గొని పిటీషన్లు చూశారు.

# టిడిపి సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం




**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** జాతీయ టిడిపి అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు,రాష్ట్ర అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్ పిలుపుమేరకు టిడిపి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్,ఆరు మండలాల టిడిపి నాయకులు, బూత్,క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రసంగిస్తూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి నాయకులు,కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదును పండగ వాతావరణం లాగా చేయాలని కోరారు. సభ్యత్వం కలిగిన ప్రతి ఒకరికి 5 లక్షల రూపాయల బీమా,అదే విధంగా మృతి చెందిన కార్యకర్తల అంత్యక్రియల కు 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటి మడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి, దండు శ్రీనివాసులు, మాజీ జెడ్పీటిసి లు ఆలం వెంకట్ నర్స నాయుడు, అమ్మలదిన్నె శాలిని దొర,శ్రీధర్ బాబు,మండల కన్వీనర్ అశోక్ టిడిపి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# దళితుల స్మశాన వాటికలను వదిలిపెట్టరా..?

**- స్మశాన వాటికలు చూపకపోతే ప్రభుత్వ కార్యాలయల్లో ఖననం చేస్తాం - ఎస్సీ ఎస్టీ సంఘాల జే ఏ సీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దళితుల స్మశాన వాటికను దౌర్జన్యంగా కబ్జా చేయాలన్న చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కుడేరు మండలం కరుట్లపల్లి గ్రామ దళితులకు చెందిన స్మశాన వాటికను వారికే దక్కేల చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. కరుట్లపల్లి గ్రామ సర్వేనెంబర్ 20లో 82 సెంట్లు దళితుల స్మశాన వాటికకు నాగలక్ష్మి కేటాయించడం జరిగిందన్నారు. అయితే స్మశాన వాటికను పొందూరు దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని చూస్తున్నారని వాపోయారు.ఇప్పటికే దళితులు చనిపోతే ఇదే స్మశాన వాటికలో ఖననం చేయడం జరిగిందన్నారు. దళితులకు సంబంధించిన స్మశాన వాటికకు ప్రహరీ గోడ,సదుపాయాలు ఏర్పరచడానికి ఎంపీ గ్రాంటు నిధుల నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు.స్థానిక దళిత సర్పంచ్ ఓబులమ్మ అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తే ఓర్చుకోలేక అడ్డు తగలడం అన్యాయమన్నారు. పూడ్చిన సమాధులను ధ్వంసం చేయడం జరిగిందని ఆవేదన చెందారు. దళిత,గిరిజనులకు స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం జీవో జారీ చేసిన పేపర్లకే పరిమితం అయ్యాయన్నారు.ఎస్సీ ఎస్టీలు చనిపోతే పూడ్చుకోవడానికి ఆరడుగుల స్థలం నేటికీ అడుగుతున్నారంటే పరిస్థితి ఎంత దయానీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కరుట్లపల్లి గ్రామ దళితులకు స్మశాన వాటిక దక్కే వరకు పోరాటం చేస్తామ న్నారు. కార్యక్రమంలో దళిత సర్పంచ్ ఓబులమ్మ. గ్రామ దళితులు గోవిందు. రమణ. అక్కులప్ప.. నారాయణస్వామి. వెంకటేసులు.ఎర్రిస్వామి. జేఏసీ నాయకులు రామకృష్ణ, దిలీప్పు, ష్కరాజు, రమేష్తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

**- సివిఆర్టి కళాశాలపై మరోసారి ధ్వజమెత్తిన జేసీ**

తాడిపత్రి మేజర్ న్యూస్ : కళాశాల గుర్తింపును రద్దు చేయాలని సివిఆర్టి కళాశాలపై మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి మరోసారి ధ్వజమెత్తారు. సివిఆర్టి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై సోమవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిఆర్టి కళాశాల లో జరుగుతున్న అక్రమాలపై ఆధారాలతో సహా నాక్ కమిటీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం లోని కొన్ని హెూటల్స్ లో నాక్ కమిటీ తో సర్ సివి రామన్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా చర్చలు జరపడం అనేక అనుమానాలకు దారితీస్తున్నాయన్నారు. ఒక విద్యార్థి బదులు మరొక విద్యార్థి పరీక్ష రాసే విధంగా కళాశాల యజమాన్యం ప్రోత్సహిస్తుందన్నారు. కళాశాల తీరు ఇంత దారుణంగా ఉన్న అధికారుల తీరు చాలా దారుణంగా ఉందన్నారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి అంటూ ఆయన డిమాండ్ చేశారు. కళాశాల అక్రమాలకు పాల్పడినట్లు తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని త్వరలోనే పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.






# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించిన వారే నిజమైన నాయకులు

**- రాష్ట్ర అధ్యక్షులు పి.వి. రమణారెడ్డి**

కదిరి, మేజర్ న్యూస్: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను ఎప్పటిక ప్పుడు పరిష్కరించి, బాధిత కుటుంబాలకు న్యాయం చేసిన వాడే నిజమైన నాయకుడని నేషనల్ మజ్దూర్ యూనిటి అసోషియే షన్ రాష్ట్ర అధ్య క్షులు పి.వి. రమణారెడ్డి తెలిపారు. జూన్-24 మాసం లో పదవీ విరమణ పొందిన కదిరి డిపో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్ కు సోమవారం విజయవాడ లో ఎన్.ఎం.యు.ఎ ఆఫీసులో ఘనంగా రాష్ట్ర కమిటి సన్మానించింది. కదిరి డిపో నుండి 5 సార్లు క్రెడిట్ కోపరేటివ్ డేలిగేట్ గా వరుసగా ఎన్నికయిన మొదటి వ్యక్తి అని, రాష్ట్రము లోని ప్రతి డిపోలోని ఉద్యోగి సమస్యకు స్పందించి, పరిష్కరిం చుటలో ఎక్కువ చొరవ చూపిన వ్యక్తి హరిమోహన్ అని ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు కొనియాడారు. క్రెడిట్ కోపరేటివ్ సోసైటిలో అనేక సంస్కరణలకు హరిమోహన్ మూలకారణమని తెలిపారు. సంస్థలో పదవీ విరమణ పొంది నప్పటికి, అసోషియేష న్ లో కొనసాగి, సభ్యులకు సేవలందిం చాలని ప్రధాన కార్యదర్శి కోరారు. తనకు విజయవాడకు పిలచి, ఘనంగా సన్మానించినందులకు రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు. కదిరి డిపో కు పేరు ప్రతిష్టలు నిలిపిన హరిమోహన్ కు సన్మానం చేసినం దులకు కదిరి డిపో నాయకులు ఎన్.వి. రమణ, బైరిశెట్టి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రములోని అన్ని డిపోల నాయకులు, ఉద్యోగులు పాల్గోన్నారు.

# రాష్ట్రస్థాయి స్కౌట్ క్యాంపు మండలంలో నిర్వహించడం గర్వకారణం



లేపాక్షి, మేజర్ న్యూస్ : గత ఐదు రోజుల నుండి రాష్ట్రస్థాయిలో జరగవలసిన కవుటు తృతీయ సోఫా మరియు రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపులను మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులమతి నందు గత శుక్రవారం నుండి మంగళవారం వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ రోజున భారత స్కౌట్ అండ్ ఆర్గనైజేషన్ నెంబర్స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానంద స్వామిని ఆహ్వానించగా ఆలయ కమిటీ చైర్మన్ అందుబాటులో లేనందువలన వారి తండ్రి గారైన విజయరావ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు ఆయన స్పందించి ఇస్కౌట్ కార్యక్రమంలో పాల్గొని తమ వంతు కృషిగా తమ కుమారుడు ఐదు రోజుల భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు మాకు ఎంతో గర్వకారణంగా ఉందని తెలియజేశారు. అలాగే మీ అందరి ఆశీస్సులు మా కుటుంబం పైన ఎల్లవేళలా ఉండేటట్లు భగవంతుడు ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు గ్రామ సర్పంచి అశ్వత్థ నారాయణ, ఆర్గనైజేషన్ కార్యదర్శులు ఆర్గనైజేషన్ థీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీల సౌత్ జోన్ పోటీలకు మసూద్ వలి ఎంపిక



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎస్కే యూనివర్సిటీ పరిధిలో అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ క్రీడా పోటీలలో ఆర్ట్స్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. దీంతో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి పామిడికి చెందిన గాజుల మసూద్ వలి ఎస్కే యూనివర్సిటీ తరపున అంతర్ యూనివర్సిటీల సౌత్ జోన్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 19 20 తేదీలలో నగరంలోని ఎస్ఎస్బిఎన్ కళాశాల క్రీడా మైదానం వేదికగా అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ క్రీడా పోటీలో అత్యంత ఉత్సాహంగా కొనసాగాయి. ఈ టోర్నీలో కామెడీ క చెందిన మసూద్ వలి అత్యంత ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని ఆర్ట్స్ కళాశాల పిడి శ్రీరాములు ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీ లో జరిగే అంత ర్ యూనివర్సిటీల సౌజన్ క్రీడా పోటీలలో ఎస్కే యూనివర్సిటీ తరుపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి..

**– యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పంచాయతీ రాజ్ ఉపాధ్యా యులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు ఇదే విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న మున్సిపల్ టీచర్లకు కూడా వర్తింపచేయాలని యూటీఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం రాఘవేంద్ర అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూల్లలో ఇప్పటికీ తగినంత మంది సబ్జెక్టు టీచర్లు లేరని, 3,4,5 తరగతులను విలీనం చేశారు తప్ప ఆ తరగతులు బోధించడానికి స్కూల్ అసిస్టెంట్ లను ఇవ్వలేదని, ఇప్పటికైనా మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీలు జరపాలని డిమాండ్ చేశారు. 2006 డిఎస్సి నుండి ఇప్పటివరకు నియమితులైన ఉపాధ్యాయులందరికి డీఎస్సీల వారీగా.. క్యాడర్ల వారీగా సీనియార్టీ జాబితాలు ఇచ్చి రెగ్యులరైజేషన్ చేయాలని. అలాగే 2008 డీఎస్సీ పిఈటిల సీనియారిటీ జాబితా గతంలో ఇచ్చారు ఆ జాబితాలో కొంతమంది పీఈటీలు పేర్లు కనిపించలేదు. లేదా మిస్ అయినాయి మిస్సయిన వాటిని కూడా చేర్చి కొత్త సీనియారిటీ జాబితా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్లకు ఇచ్చినట్లే మున్సిపల్ ఉపాధ్యాయులకు అర్బన్ ఎంఈఓ పోస్టులు ఇవ్వాలని, మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీలలో నిరుపయోగంగా పడి ఉన్నాయి. జీతాల నుండి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేయాలని, ఖాతాలలో ఉన్న సొమ్ము అవసరా



లకు వినియోగించు కునేందుకు అవకాశం కల్పించాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూలలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎస్జిటి పండిట్, పియిటి పోస్టులను అప్ గ్రేడ్ చెసి నవంబర్ లోగా అప్ గ్రేడ్ పోస్టులలో మున్సిపల్ టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, మున్సిపల్ ప్రధానోపాధ్యాయుల్లో అర్హులైన వారిని అర్బన్ ఎంయిఓలుగా నియమించాలి, మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ ఖాతాలు తెరిపించాలని, మున్సిపల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప ప్రధాన కార్యదర్శి లింగమయ్య గౌరవ అధ్యక్షులు రమణయ్య కోశాధికారి రాఘవేంద్ర సహాధ్యక్షురాలు సరళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు వివిధ మున్సిపాలిటీల నాయకులు పవన్ కుమార్ ఆదిశేషయ్య శ్రీనివాసులు నాగేంద్ర కృష్ణయ్య మల్లికార్జున కృష్ణ కాంత్ పవన్ సోమశేఖర్ రామయ్య మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రోగికి పెద్దపేగు క్యాన్సర్!

**– అత్యంత సమస్యాత్మకమైన పరిస్థితి – కిమ్స్ సవీరా ఆస్పత్రిలో విజయవంతంగా చికిత్స**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బుక్కపట్నం గ్రామానికి చెందిన చిన్న కుళాయప్ప అనే వ్యక్తి గత రెండు నెలలుగా తీవ్రమైన కడుపునొప్పి, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం లాంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బెంగళూరు తీసుకెళ్లగా, పెద్ద పేగుకు క్యాన్సర్ ఉందని, దాంతోపాటు క్షయ (టీబీ) కూడా ఉందని తేలింది. దాంతో చికిత్స కోసం అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ అతడికి చికిత్స చేసిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డాక్టర్ ఎన్. మహ్మద్ షాహిద్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. "కుళ్లాయప్పకు పెద్దపేగుల క్యాన్సర్ ఉండడంతో శస్త్రచికిత్స చేసి తొలగించాలి. కానీ, అతడికి టీబీ కూడా ఉండడం వల్ల ముందుగా పల్మనాలజిస్టు అభిప్రాయం తీసుకున్నాం. శస్త్రచికిత్స చేసిన తర్వాత ఏటీటీ మందులతో చికిత్స చేయాలని ఆయన సూచించారు. దాంతో ముందుగా రోగికి ఎడమ వైపు హెమికోలెక్టమీ అనే శస్త్రచికిత్స చేశాం. ఇందులో పెద్దపేగులో క్యాన్సర్ ప్రభావితమైన భాగాన్ని పూర్తిగా తొలగించాం. మిగిలిన భాగాన్ని కలిపి కుట్టేశాం. రోగికి టీబీ ఉండడంతో శస్త్రచికిత్స చేసిన తర్వాత కొద్దిరోజులు ఐసొలేషన్ గదిలో ఉంచాం. శస్త్రచికిత్స చేసిన ఐదు రోజుల తర్వాత ఎలాంటి సమస్యలు లేకపోవడంతో ఏటీటీ



మందులు వాడడం మొదలుపెట్టాం. కొలోరెక్టల్ క్యాన్సర్ అనేది పెద్దపేగులకు సంబంధించి వచ్చే క్యాన్సర్లలో చాలా తరచుగా వస్తుంది. స్ప్లినిక్ ఫ్లెక్సర్ క్యాన్సర్‌నే కొలోన్ క్యాన్సర్ అటారు. ఇది అన్నిరకాల కొలోన్ క్యాన్సర్లలో 2-8% మాత్రమే ఉంటుంది. స్ప్లినిక్ ఫ్లెక్సర్ క్యాన్సర్‌కు అధిక మూలకణ రుగ్మత ప్రధాన కారణం. దీని నిర్ధారణ ఆలస్యం అయితే చికిత్స కూడా కొంత కష్టం అవుతుంది. అయితే, ఇతర కొలోన్ క్యాన్సర్లతో పోలిస్తే ఇందులో కూడా జీవనప్రమాణంలో పెద్దగా మార్పు ఉండదని పరిశోధనల్లో తేలింది. దీనికి శస్త్రచికిత్స చేసేటప్పుడు ప్రభావితమైన లింఫ్ నోడ్లు అన్నింటినీ కూడా తొలగిస్తే ఫలితాలు మెరుగ్గా ఉంటాయి" అని డాక్టర్ మహ్మద్ షాహిద్ వివరించారు.

## ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హిందూపురం పట్టణంలో రైల్వే స్టేషన్ సమీపంలో గన్ సర్కిల్ నందు అమరవీరుల స్థూపం వద్ద వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, టూ టౌన్ సిఐ కరీం బాషా, పోలీస్ సిబ్బందితో కలిసి అమరవీరులకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో అనుక్షణం పునీతులై వీరమరణం పొందిన యోధాను, యోధులకు భారతమాత ముద్దుబిడ్డలకు మీ శౌర్య పరక్రమాలు మీ సాహస కృత్యం పోలీసులందరికీ స్ఫూర్తిదాయకం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు నిరాజనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## క్రీడా వికాస కేంద్రం పరిశీలన రాష్ట్ర శాప్ చైర్మన్

హిందూపురం మేజర్ న్యూస్:– స్థానిక పట్టణం లోని ఎమ్జీఎమ్ గ్రౌండులో అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడా వికాస కేంద్రం భవనాన్ని, ఇండోర్ స్టేడియాలను ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్)



చైర్మన్ అనిమిని రవినాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత క్రీడాకారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా కేవీకేలు, ఇండోర్ అవుడ్డోర్ స్టేడియంల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారన్నారు. 90శాతం పనులు కూడా పూర్తయ్యాయని, కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పట్టించుకున్న దాఖలాలు ఎక్కడా లేవన్నారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన కేవీకే పనులను త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. అలాగే హిందూపురంలో శిథిలావస్థకు చేరుకున్న ఇండోర్ స్టేడియంపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా డీఎస్డీఓ ఉదయ్ భాస్కర్, అనంతపురం డీఎస్డీఓ షేక్ షఫీ, కోచ్‌లు, క్రీడాకారులు , టిఎన్ఎస్ఎఫ్ అభి, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## కొడిగెనహళ్లి గురుకుల ప్రతిభా పాఠశాలను సందర్శించిన సీఈఓ

పరిగి మేజర్ న్యూస్ :విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి, వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి నూతన ఆవిష్కరణలను చేయుటలో భాగంగా అటల్ ఇంకుబేషన్ సెంటర్ ఎస్.కే.యూనివర్సిటీ అనంతపురం వారు అటల్ ఇంకుబేషన్ ల్యాబ్ ను పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. అటల్ ఇంకుబేషన్ సెంటర్ సీ.ఈ.ఓ డాక్టర్ చంద్ర మౌళి పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ. సాల్మన్ రాజ్ మాట్లాడుతూ సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకునే విధంగా విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ.ఎన్.వీ.మురళీధర బాబు మాట్లాడుతూ ఈ అటల్ ఇంకుబేషన్ ల్యాబ్ ను పాఠశాలలో ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న వైజ్ఞానిక నైపుణ్యాన్ని మెరుగు పరిచి, వారి ద్వారా నూతన ఆవిష్కరణలను చేయుటకు అవకాశం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అశ్వర్థ నారాయణ , సుదర్శన్ పాఠశాల సైన్స్ ఉపాద్యాయులు నాగ్ మోహన్, పర్వీన్, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న చైనా విద్యాసంస్థలు..

**చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ డీఈఓ కు ఏఐఎస్ఎఫ్ వినతి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఇన్చార్జ్ విద్యాశాఖ అధికారి కృష్ణయ్య కు వినతిపత్రం సమర్పించారు. చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళనలో తీవ్రత చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయకులు హర్ష కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ప్రీ -ఆర్‌డి ఎంపికలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో విశ్వవిద్యాలయం లో సోమవారం ప్రీ రిపబ్లిక్ పేరేడే క్యాంపు ను ఎస్కేయూ జేఎన్టీయూఏ విశ్వవిద్యాలయాలు సంయుక్తంగా ఎన్ఎస్ఎస్ ప్రీ-ఆర్.డి ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలు ఎన్.ఎస్.ఎస్. రీజనల్ డైరెక్టర్ సైదా, ఎస్కె యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ మురళీధర్ రావు, జె.ఎన్.టి.యు.ఎ. ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శారదతో కలిసి రెండు యూనివర్సిటీల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల కోసం ప్రీ-ఆర్.డి. ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఎత్తు, పరుగు సామర్థ్యం, కవాతు ప్రదర్శన మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో సహా వాలంటీర్ల శారీరక దృఢత్వం యొక్క సమగ్ర మూల్యాంకనంపై ఆధారపడి ఉంటుందని, ఈ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వాలంటీర్లను మాత్రమే తదుపరి పరిశీలన కోసం తదుపరి జాబితా తయారు చేయబడుతుందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు తెలిపారు.



ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసే

# ఏకైక వ్యక్తి పోలీస్ మాత్రమే

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు**

**పోలీసులు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రజల కోసం తమ జీవితాన్ని త్యాగం చేసే ఏకైక వ్యక్తి పోలీస్ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో జిల్లా జడ్జి శ్రీనివాసులు, డిఐజి షిమోషి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1959 లో మన దేశ సరిహద్దుల్లో చైనాతో జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుని స్మరించుకుంటూ ఈ వారోత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. కేవలం అదొక సంఘటనలోనే కాకుండా తరచూ అసాంఘిక శక్తులతో పోరాడే సమయంలో ఎంతో మంది పోలీసులు కోల్పోతున్నామని అన్నారు. అలాంటి వారి కుటుంబాలకు మనం ఎంత చేసినా తక్కువేనని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో అత్యంత కష్టం, ప్రాణాలకు తెగించి చేసే ఉద్యోగం పోలీస్ వృత్తి మాత్రమేనని అన్నారు. పోలీసులకు విధినిర్వహణలో ఎన్నో సవాళ్లు ఉంటాయని... వారికి ప్రజలంతా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు కుమార్ సహకారం ఎప్పటికీ ఉంటుందని దగ్గుపాటి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఏఎస్పి రమణమూర్తి, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్జెడి శామ్యూల్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రంలో జరుగుతున్న ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ కేంద్రాన్ని ఆర్జెడి శామ్యూల్ సోమవారం తనిఖీ చేశారు. మొత్తం 250 మంది ఉపాధ్యాయులు హాజరు కావాల్సి ఉండగా 243 మంది హాజరయ్యారు. ఏపిసి, డివైఈఓ, రాష్ట్ర పరిశీలకులు మల్లికార్జున, ఏఎంఓ తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు శిక్షణ శిబిరం విజయవంతంగా పూర్తయినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఎఫ్ ఎల్ ఎన్ మాడ్యూల్ ను ఆవిష్కరించారు.

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం పర్యటించారు. పట్టణంలోని పాత కోటలో పర్యటిస్తూ ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి కౌన్సిలర్లు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు ఎస్సై గోపి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ నందు గల రికార్డుల నిర్వహణ, విహెచ్ఎఫ్ సెట్, పోలీసుల విధులు, కేసులకు సంబంధించి పలు సెక్షన్లు, పోలీస్ స్టేషన్ లోని సెల్, ఎఫ్ఐఆర్ నమోదు ఇతర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు, కానిస్టేబుల్ నారాయణస్వామి, ఇంచార్జ్ మల్లికార్జున, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

అకాల వర్షాలకు పూర్తిగా

# దెబ్బ తిన్న వేరుశనగ పంట



## పొలంలోని వేరుశనగ మొలకలు రావడంతో రైతుల అవస్థలు.

**వేరుశనగ మేత నల్లగా మారి పనికి రాకుండా పోయింది.**
**- రైతు రంగే గౌడ్**

**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గ వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన వేరుశనగ పంట ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతనడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఏర్పడింది. స్థానిక మండల పరిధిలోని కోడిగానిపల్లి గ్రామానికి చెందిన రంగే గౌడ్ అనే వ్యక్తి కౌలుకు రెండున్నర ఎకరాల భూమిని తీసుకొని వేరుశనగ పంట సాగు చేశానని, కానీ ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు వేరుశనగ పంట తొలగించడంతో పంట పూర్తిగా తడిసిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పొలంలోని పంట మొలకలు వచ్చాయని , అదేవిధంగా వేరుశనగ తీగ కూడా నల్లగా మారి పనికిరాకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటకు ఖర్చు చేసిన పెట్టుబడి ఖర్చు మరియు కూలీల ఖర్చు కూడా వచ్చే కూలీల ఖర్చు కూడా వచ్చే లాగా లేదని ఆయన అన్నారు. వేరుశనగ పంట సాగుకు దాదాపు 50 వేల రూపాయలు అప్పు చేశానని, కానీ ప్రస్తుతం చేతికొచ్చిన పంట ఈ విధంగా మారడంతో దిక్కు తోచని స్థితి ఏర్పడిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వమే నష్ట పరిహారం అందించి తనను ఆదుకోవాలని రైతు రంగే గౌడ్ అధికారులను కోరారు.

# ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

## నూతన సిసి రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల





**మడకశిర,మేజర్ న్యూస్: కూటమి** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు.స్థానిక మండల పరిధిలోని ఎమ్ రంగాపురం మరియు అయ్యవారిపల్లి గ్రామాలలో సోమవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా తొలుతగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల కు గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు నూతన సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం కూడా జరిగిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రధాన సమస్యలైనా రోడ్లు, తాగునీటి, డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం ప్రతి నియోజకవర్గానికి 25 నుంచి 30 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో పల్లెల అభివృద్ధిని పంచాయతీ అభివృద్ధి ని పూర్తిగా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆయన తెలిపారు. పంచాయతీ ఖాతాల్లో నిధులను గత వైసిపి ప్రభుత్వం స్వాహా చేసి సర్పంచులకు, పంచాయతీ అభివృద్ధి కి తీవ్ర అన్యాయం గత ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సర పాలనలో కనీస తాగునీటి అవసరాలు తీర్చిన పాపాన పోలేదని ఆయన ఎద్దేవా చేశారు .చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే పంచాయతీలకు నిధులు అందించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి కోసం గ్రామాలలో దాదాపు 100 బోర్లను తవ్వించి ప్రజలకు తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గంలోని గ్రామాలలో సిసి రోడ్లను , కల్వర్టులను నిర్మిస్తున్నామని అదేవిధంగా రైతులకు ఇచ్చిన హామీలను త్వరలోనే అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఎంపీడీవో సోనీ బాయ్ , ఉపాధి హామీ సిబ్బంది, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కార్యదర్శులు, క్లస్టర్ ఇంఛార్జి లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, కూటమి నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి




**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుందర దేవి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు నారా బ్రాహ్మణి వెంటనే స్పందించి హెరిటేజ్ సంస్థ ద్వారా చిలమత్తూరు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మూడు లక్షలు విలువగల 9 కంప్యూటర్లు, ఒక జిరాక్స్ మెషీన్, ఒక ప్రింటర్, జడ్పీజిహెచ్ హై స్కూల్ కు 2 లక్షల 50 వేల విలువగల 5 కంప్యూటర్లు, ఒక జిరాక్స్ మిషన్ ఒక సౌండ్ సిస్టంను, మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ కి ?1, 50, 000 విలువగల యాబై వాల్ ఫ్యాన్ల ను వసుంధర దేవి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ ప్రహరి గోడ నిర్మాణానికి రూ . 50 లక్షలతో భూమి పూజ చేసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వసుంధర దేవి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులు గా ఎదగాలన్న ఉద్దేశంతో హెరిటేజ్ కంపెనీ వారు ఎంతో దృఢ సంకల్పంతో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడానికి కళాశాల, పాఠశాల విద్యార్థులకు, టేక్ లోడు గురుకుల విద్యాలయ విద్యార్థినులకు కంప్యూటర్లు, ప్రింటర్లు, జిరాక్స్ మిషన్, ఫ్యాన్ లు అందజేయడం చాలా సంతోషం అన్నారు. విద్యార్థులు విద్యాభివృద్ధిలో రాణిస్తూ అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని ఆమె ఆకాంక్షించారు.






## హరిద్వార్‌లో జరిగే జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీలకు పురం విద్యార్థులు ఎంపిక..

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : నవంబర్ 18 నుంచి 20 వరకు ఉత్తరాఖండ్ హరిద్వార్ లో జరిగే జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీలకు మన హిందూపురం పట్టణంలోని గ్రాప్లింగ్ ఇన్స్ట్రక్టర్ ఎం చరణ్ రాజ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన హితేష్ శ్రీ చరణ్, సయ్యద్, యాహియా, నందకిషోర్, అర్షద్, కెఎం ఉసామా ఖాన్ , కిషన్ సింగ్ రాజ్ పుత్ అనే 8మంది విద్యార్థులు ఎంపికయ్యారని రెస్లింగ్ కోచ్ లు ఆర్కే రమేష్, ఎం చరణ్ రాజు, రెఫరీ ఉసామా ఖాన్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల హిందూపురం పట్టణ ప్రముఖులు గ్రాప్లింగ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## కబడ్డీ విజేత ఎస్ఎస్బీఎన్ కళాశాల జట్టు

**- ఆర్ట్స్ కళాశాల జట్టుపై 30 పాయింట్లతో ఘనవిజయం**

**- ముగిసిన ఎస్కే యూనివర్సిటీ గ్రూప్ బి క్రీడా పోటీలు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎస్కే యూనివర్సిటీ అంతర్ కళాశాలల కబడ్డీ విజేతగా ఎస్ ఎస్ బీ ఎన్ కళాశాల జట్టు నిలిచింది. నగరంలోని ఎస్ ఎస్ బీ ఎన్ కళాశాల క్రీడా మైదానం వేదికగా నిర్వహించిన కబడ్డీ ఫైనల్ పోటీలలో ఎస్ ఎస్ బి ఎన్, ఆర్ట్స్ కళాశాల జట్లు తలపడ్డాయి. దీంతో ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల జట్టు ఆర్ట్స్ కళాశాల జట్టుపై 30 పాయింట్లతో ఘన విజయాన్ని సాధించింది. యూనివర్సిటీ పరిధిలో అత్యంత క్రీడా ప్రతిభను చాటి గ్రూపు బి క్రీడా పోటీలలో ఎస్ ఎస్ బి ఎన్ జట్టు తన కీర్తిని నిలుపుకుంది. దీంతో మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలు సోమవారం సాయంత్రం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఎస్.కె యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ జెస్సీ, ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడలలో గెలుపు ఓటములు సమానమని క్రీడా నైపుణ్యమే ప్రధాన అంశమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ట్రోఫీలను అందించి వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు ప్రసాద్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.